Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 219 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)


గురువారం, 9 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015

# రోడ్ల కనెక్టివిటీతో ఎకనామిక్ యాక్టివిటీ

**- పోర్టు కారిడార్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు - జాతీయ రహదారుల నిర్మాణంతోనే జాతి నిర్మాణం - గోదావరి పుష్కరాల్లోపే రహదారుల నిర్మాణం... మరమ్మత్తులు**

**- ఈవీ బస్సుల వినియోగం పెంచి రవాణా వ్యయం తగ్గేలా చర్యలు - రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారుల ప్రాజెక్టులపై సమీక్షించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**





**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలకు ఊతమిచ్చేలా జాతీయ, రాష్ట్ర రహదారుల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశం చేశారు. జాతీయ రహదారులు రాష్ట్రంలోని పోర్టులతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాలను కనెక్ట్ చేసేలా నిర్మాణం చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం రహదారులు భవనాలు, రవాణా, జాతీయ రహదారి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి సమీక్షించారు. రాష్ట్రంలో రోడ్ల నిర్వహణ, పాత్ హోల్ ఫ్రీ రహదారులు, ఈవీ బస్సుల వినియోగం, వివిధ రాష్ట్రాలను అనుసంధానించేలా జాతీయ రహదారి ప్రాజెక్టుల నిర్మాణంపై సమీక్షలో చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో రహదారుల నిర్వహణ పటిష్టంగా ఉండాలి. మొత్తంగా 45,433 కిలోమీటర్ల మేర రోడ్లు ఉంటే... వాటిల్లో ఏటా 10,238 కిలోమీటర్ల మేర నిరంతర నిర్వహణ చేయాల్సి ఉంది. ప్రజలకు రోడ్ల వల్ల ఇబ్బంది లేకుండా చూడాలి. రోడ్ల నిర్వహణ అనేది నిరంతర ప్రక్రియగా చేపట్టాలి. ఎక్కడైనా రోడ్లకు గుంతలు పడితే... వాటినే వెంటనే సరిదిద్దితే ఇక ఇబ్బందులు ఉండవు. రోడ్ల నిర్వహణలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎలాంటి పద్ధతులను అవలంబిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఆర్ అండ్ బీ రహదారుల మెయింటెనెన్స్ కోసం నిధుల కొరత లేకుండా చూడాలి. వివిధ ప్రాంతాల్లో భౌగోళిక పరిస్థితులను అధ్యయనం చేసి దాని ఆధారంగా రహదారుల నిర్మాణం జరగాలి. రహదారి నిర్వహణకు ప్రామాణికతను నిర్దేశించాలి. స్థానికంగా భౌగోళిక పరిస్థితులు, వాతావరణం అంశాలను పరిగణనలోకి తీసుకుని రోడ్ల నిర్వహణలో చర్యలు చేపట్టాలి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, బ్లాక్ కాటన్ సాయిల్ ఉన్న చోట హైబ్రీడ్ మోడల్‌లో బీటీ లేదా వైట్ ట్యాప్ రోడ్ల నిర్మాణం చేపడితే బాగుంటుంది. కాలువలు ఉన్న 570 కిలోమీటర్ల మేర రహదారులు పదే పదే ధ్వంసం అవుతున్నాయి. ఇలాంటి ప్రాంతాల్లో ఏ మెటీరియల్‌తో రోడ్ల నిర్మాణం జరిగితే బాగుంటుందనేది ఆలోచన చేయాలి. దీనిపై యూనివర్శిటీల్లో అధ్యయనం చేయిస్తే కొత్త ఆవిష్కరణలు వస్తాయి. గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో రోడ్ల మరమ్మతులు చేపట్టండి. గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తంగా 471 గ్రామాల్లో రోడ్లను మరమ్మత్తులు చేపట్టాలి. గ్రేటర్ రాజమహేంద్రవరం పరిధిలో చేపట్టే రోడ్ల అభివృద్ధి అనేది అన్ని ప్రాంతాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా పనులు చేపట్టాలి. పుష్కరాలకు ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలో రూ.400 కోట్లతో 531 కిలోమీటర్ల పొడవైన రహదారులను అభివృద్ధి చేయాలి. దీని కోసం సాస్కీ నిధులను వినియోగించుకోవాలి. కుంభమేళా తరహాలో పుష్కరాలకు నిధులు ఇవ్వాలని కోరుతూ కేంద్రానికి లేఖ రాయాలని' అని సీఎం సూచించారు.

**పోర్టుల అనుసంధానానికి ప్రాధాన్యత**

"రాష్ట్రంలోని పోర్టులను కనెక్ట్ చేసేలా జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టాలి. ఆర్థిక లావాదేవీలకు కేంద్రంగా పోర్టులు ఉన్నాయి. పోర్టులను కనెక్ట్ చేసేలా పశ్చిమ భారతంలో గుజరాత్ మోడల్ అలానే ఉంది. తూర్పు భారతంలో తీర ప్రాంతం, పోర్టుల విషయంలో ఏపీ కీలకంగా ఉంది. ఈస్ట్-వెస్ట్ కారిడార్ గా జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి. ఈ రకమైన కనెక్టివిటీని పెంచడం ద్వారా లాజిస్టిక్స్ వ్యయం గణనీయంగా తగ్గించటమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలి. లాజిస్టిక్స్ రంగాన్ని రాష్ట్రంలో అభివృద్ధి చేసేలా పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టాలి. దీని నిమిత్తం ఏపీ లింక్ ద్వారా ఆర్థిక వనరుల్ని సమకూరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. మౌలిక సదుపాయాల ద్వారా సామాన్యుడికి సౌకర్యాలు పెరగాలి, ఇదే సమయంలో ఆర్థిక లావాదేవీలు జరగాలి. ప్రభుత్వం ప్రజాధనాన్ని అభివృద్ధి కోసం ఖర్చు చేస్తోంది. ప్రతి పైసా సద్వినియోగం కావాలి. అత్యుత్తమ ఫలితాలు రావాలి. ప్రస్తుతం 73 శాతం కార్గో రోడ్ రవాణ ద్వారానే వెళ్తోంది.

రైల్వే ద్వారా వెళ్లే కార్గో వ్యయం తక్కువగా ఉన్నట్టే రహదారుల కార్గో వ్యయం కూడా తగ్గాల్సిన అవసరం ఉంది. మూలపేట, విశాఖ, గంగవరం, కాకినాడ, మచిలీపట్నం, రామా యపట్నం, కృష్ణపట్నం పోర్టుల మధ్యనున్న ప్రాంతాలను అను సంధానిస్తూ జాతీయ రహదారుల నిర్మాణం జరగాలి. ఆయా పోర్టులను అనుసంధానం చేసే సమయంలో ఆయా పోర్టులకు సమీపంలోని పొరుగు రాష్ట్రాల సరిహద్దులను కలుపుకుని వెళ్లేలా ప్రధాన రహదారులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాలు ఉండాలి. రహదారుల నిర్మాణం వల్ల ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలి. జాతీయ రహదారులకు సమీపంలో ఉండే ప్రాంతాల అభివృద్ధి జరగాలి. జాతీయ రహదారులతో పాటు దేశ నిర్మాణం జరగాలి. ఏపీ పారిశ్రామిక, ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా మారుతోంది. జాతీయ అంతర్జాతీయ మార్కెట్లకు కనెక్టు చేసేలా రహదారులు రావాలి. వివిధ నగరాలకు రింగ్ రోడ్లు వస్తే ఆయా ప్రాంతాల్లో ఆర్థిక కార్యకలాపాలు విస్తృతం అవుతాయి. పొరుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రధాన నగరాలను ఏపీని కనెక్టు చేసేలా రహదారుల నిర్మాణం జరగాలి. ఖరగ్ పూర్- అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్-శ్రీశైలం డోర్నాల హైవే, కల్వకుర్తి-నంద్యాల హైవే వంటి జాతీయ రహదారుల నిర్మాణం జరిగితే కనెక్టివిటీ మరింత పెరుగుతుంది. వివిధ కారిడార్ల ద్వారా 1335 కిలోమీటర్ల జాతీయ రహదారుల రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయి. ఈ ఏడాదిలో రూ.24,502 కోట్ల విలువైన ప్రాజెక్టులు పూర్తి కావాలి. రాజమండ్రి, కాకినాడ, తిరుపతి, కర్నూలు, నెల్లూరు ప్రాంతాల్లో అవుటర్ కారిడార్ మోడల్స్‌ను అధ్యయనం చేయాలి." అని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

**ఈవీలతో తక్కువ రవాణా వ్యయం**

"అతి తక్కువ వ్యయంతో ప్రజా రవాణా అందుబాటులోకి రావాలి. దీనికి ఈవీ బస్సుల వినియోగం సరైన మార్గం. క్లీన్ ఫ్యూయెల్ వినియోగం ఎక్కువ జరిగితే ఖర్చు తగ్గుతుంది. ఫలితాలు ప్రజలకు అందుతాయి. సోలార్ పవర్ ను సమర్థంగా నిర్వహించడం ద్వారా విద్యుత్ కొనుగోలు ధరను సుమారు రూ.1 మేర తగ్గించగలిగాం. కాస్ట్ ఆప్టిమైజేషన్ ఆఫ్ ఫ్యూయల్ విధానంపై దృష్టి సారిస్తే తక్కువ ఖర్చు.. ఎక్కువ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఈవీ బస్సులకు కిలో మీటరుకు రూ.72 వ్యయం అవుతోంది. వివిధ మోడళ్లను అధ్యయనం చేసి అతి తక్కువ వ్యయంతో ఈవీలను ఆపరేట్ చేయాలి. ఛార్జింగ్ స్టేషన్లు, బ్యాటరీ స్టాండర్డైజేషన్ లాంటి అంశాలను పరిశీలించాలి. అన్నీ కేటగిరీల్లోనూ ఏసీ ఈవీ బస్సులే ఉండాలి. ఈ సైకిళ్ల వినియోగం మరింతగా పెంచేలా ప్రమోట్ చేయాలి. ఈ-సైకిళ్లు మాస్ ట్రాన్ పోర్టుగా మారేంతగా ప్రజలకు అవగాహన కల్పించాలని" సీఎం స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆర్టీసీ ఎండీ బాలసుబ్రహ్మణ్యం, జాతీయ రహదారుల సంస్థ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సమష్టిగా నారీశక్తిని బలోపేతం చేద్దాం!



**ఢిల్లీ :** మరికొన్ని రోజుల్లో దేశంలోని అన్ని ప్రాంతాల్లో పండగ వాతావరణంతో సందడి మొదలు కాబోతున్నది. అస్సాం ప్రజలు రొంగాలి బిహు జరుపుకొంటే, ఒడిశా ప్రజలు మహా బిషుబ పాన సంక్రాంతి నిర్వహిస్తారు. పశ్చిమ బెంగాల్లో పొయిలా బైశాఖ్ బెంగాలీల నూతన సంవత్సరానికి నాంది పలికితే..కేరళలో సంబరంగా విషు పండగ నిర్వహిస్తారు. తమిళనాడులో పుత్తాండు పర్వదినాన్ని, పంజాబ్ సహా ఉత్తర భారతంలోని ఇతర ప్రాంతాల్లో బైశాఖీ వేడుకను చేసుకుంటారు. ఇవన్నీ ఆశాభావాన్ని, సానుకూల దృక్పథాన్ని పెంపొందిస్తాయి. దేశ విదేశాల్లో ఈ వేడుకలను నిర్వహించుకొనే వారందరికీ నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ పవిత్ర ఉత్సవాలు అందరి జీవితాల్లోనూ ఆనం దాన్నీ, సౌభాగ్యాన్నీ తీసుకు రావాలని ఆకాంక్షిస్తున్నాను. ఏప్రిల్ 11 నుంచి మహాత్మా ఫూలే 200 జయంత్యుత్సవాలను మనం ప్రారంభించుకుంటున్నాం. ఈ నెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌కు యావత్ భారతదేశం నివాళి అర్పిస్తుంది. ఈ ప్రత్యేక సందర్భాలే కాకుండా, మన హృదయాలూ, ఆలోచనలూ పునర్నవీకరణ స్ఫూర్తితో నిండిన వేళ..మన దేశం మరో చారిత్రక విజయం ముంగిట నిలబడింది. ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్టం చేసుకోవడానికి, సమానత్వం, సమ్మిళిత్వం దిశగా మన సమష్టి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి లభించిన గొప్ప అవకాశమిది. మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదించేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనిని ఓ శాసనపరమైన కార్యక్రమంగా పేర్కొంటే ఈ బిల్లు ప్రాధాన్యాన్ని తగ్గించినట్టే అవుతుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబం. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవి. అమూల్యమైనవి. ప్రతి రంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు నేడు భారత్ కేంద్రంగా మారింది. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి కళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళిత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు... ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవుతాయి. రానున్న అంటే...2029లో లోక్ సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలు చేయడం అనివార్యం. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు దశాబ్దాలుగా ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టా రు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్ల మెంటు ఆమోదించింది. నా జీవితంలోని అత్యంత ప్రత్యేకమైన సందర్భాల్లో ఒకటిగా నేను దీనిని భావిస్తాను. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తిలో ప్రతిధ్వనిస్తోంది. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలని మన రాజ్యాంగ నిర్మాతలు ఆకాంక్షించారు. ఈ ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ప్రయత్నాల్లో ప్రధానం... శాసన వ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం. దేశ భవిష్యత్తును (మిగతా 8వ పేజీలో)

# బాలల భద్రత, హక్కుల పరిరక్షణకు సమిష్టి బాధ్యత



**అమరావతి, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో బాలల భద్రత మరియు హక్కుల పరిరక్షణ సమాజంలోని ప్రతి ఒక్కరి ప్రధాన బాధ్యత అని బాలలపై జరుగుతున్న లింగ ఆధారిత హింస ఒక తీవ్రమైన సామాజిక సమస్యగా మారుతున్న నేపథ్యంలో, దీనిని అరికట్టేందుకు సమాజంలో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ వేటుకూరి ఏ వి ఎస్ ఎస్ రాజు అన్నారు. హెల్ప్ సంస్థ రూపొందించిన "బాలలపై జరుగుతున్న లింగ ఆధారిత హింసను అర్థం చేసుకోవడం మరియు ఎదుర్కోవడం" అనే పోస్టర్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ వేటుకూరి ఏ.వి.ఎస్.ఎస్.రాజు విడుదల చేశారు ఛైర్పర్సన్‌తో పాటు కమిషన్ సభ్యులు వి.గాంధి బాబు, కే.జి, వెంకట పద్మలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ వేటుకూరి ఏ వి ఎస్ ఎస్ రాజు మాట్లాడుతూ బాలలపై జరుగుతున్న లింగ ఆధారిత హింసపై ప్రజలకు, బాలలకు అవగాహన పెంచేందుకు ముందుకు వచ్చిన హెల్ప్ సంస్థను ఆయన అభినందిస్తూ, ఇటువంటి ప్రయత్నాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదం చేస్తాయని అన్నారు. బాలల రక్షణ కోసం వ్యవస్థలను మరింత బలోపేతం చేయడం, బాధితులకు తక్షణ సహాయం అందించడం, అలాగే ఇలాంటి ఘటనలను నిర్భయంగా అధికారులుకు తెలియజేయడానికి ప్రజలను ప్రోత్సహించడం కీలకమని ఆయన వెల్లడించారు. ప్రతి చిన్నారి సురక్షితంగా, గౌరవప్రదంగా ఎదగాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధికారులు మరియు సమాజం మొత్తం కలిసికట్టుగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వి.గాంధి బాబు, కే.జి,వెంకట పద్మలతతో పాటు హెల్ప్ సంస్థ కార్యదర్శి నిమ్మరాజు రామ్మోహన్, హెల్ప్ ప్రోగ్రాం మేనేజర్ వి.భాస్కర్ పాల్గొన్నారు.


# "పార్శిల్ ప్యాకింగ్ - బుకింగ్ ఒకే చోట" - "తపాల శాఖ నూతన సేవలు"

**విజయవాడ, (రాజధాని వార్తలు):** పోస్టల్ శాఖ ప్రజల యొక్క పార్శిల్ ప్యాకింగ్ సమస్యను గుర్తించి ఇప్పుడు విజయవాజ పోస్టల్ డివిజన్ పరిధిలోని 19 ఆఫీసుల యందు పార్సిల్ ప్యాకింగ్ యూనిట్లను ఏర్పాటు చేసినది. ఇప్పటి వరకు ప్రజలు తమ పార్శిల్ ప్యాకింగ్ కోసం ప్రైవేటు వ్యక్తుల మీద ఆధారపడేవారు. పోస్టాఫీసులలోని పార్శిల్ ప్యాకింగ్ యూనిట్ల యందు కస్టమర్లు నిర్దేశించిన రుసుము చెల్లించిన యెడల నాణ్యమైన సామగ్రితో పార్సిల్ ప్యాకింగ్ మరియు బుకింగ్ సదుపాయం ఒకేచోట కల్పించటం జరుగుతుంది.

పార్సిల్ ప్యాకింగ్ చేసినందుకు కనీస రుసుమును (రూ.10+జిఎస్‌టి) మాత్రమే సర్వీస్ చార్జెస్‌గా వసూలు చేయటం జరుగుతుంది. కావున కస్టమర్లు విజయవాడ పోస్టల్ డివిజన్ పరిధిలోని 1) విజయవాడ జిపిఓ, 2) బంకింగ్‌హామ్‌పేట్ హెచ్‌ఓ, 3) విజయవాడ పాలిటెక్నిక్ ఎస్‌ఓ, 4) వెంకటేశ్వరపురం ఎస్‌ఓ, 5) అజిత్‌నగర్ ఎస్‌ఓ, 6) గాంధీనగరం ఎస్‌ఓ, 7) సత్యనారాయణపురం ఎస్‌ఓ, 8) ఆటోనగర్ ఎస్‌ఓ, 9) గొల్లపూడి బజార్ ఎస్‌ఓ, 10) కంకిపాడు ఎస్‌ఓ, 11) జగ్గయ్యపేట ఎస్‌ఓ, 12) రామవరప్పాడు ఎస్‌ఓ, 13) నందిగామ ఎస్‌ఓ, 14) మైలవరం ఎస్‌ఓ, 15) పోరంకి ఎస్‌ఓ, 16) కామకోటినగర్ ఎస్‌ఓ, 17) విటిపిఎస్ ఎస్‌ఓ మరియు 18) బిపిసి, విజయవాడ; 19) ఎఫ్‌పిఓ, గొల్లపూడి పోస్టాఫీసుల యందు గల పార్సిల్ ప్యాకింగ్ సౌకర్యమును సద్వినియోగం చేసుకోవాలని వీ.నరసింహస్వామి, సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, విజయవాడ డివిజన్, విజయవాడ సూచించారు.

# శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం ఆధ్యాత్మిక కేంద్రం, ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని మంగళవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ తన సతీమణితో కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం ఏఈఓ తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ఆలయ పర్యవేక్షణ అధికారి వారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలను అనుసరించి స్వామివారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు సింహాచల క్షేత్రంలోని అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి దివ్య రూపం, క్షేత్ర ప్రాశస్త్యం గురించి వివరించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే దంపతులకు 'వేద ఆశీర్వచనం' అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఏఈవో స్వామివారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు. స్వామి వారి జ్ఞాపిక (చిత్రపటం) మరియు పవిత్ర ప్రసాదాలను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జనసేన నేత శ్రీనివాస్, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

# 'మీ భూమి-మీ హక్కు'లో భాగంగా వేమూరు నియోజకవర్గంలో రైతులకు పట్టాదారు పుస్తకాలు అందించనున్న సీఎం

## - ఇప్పటి వరకూ 22.79 లక్షల పట్టాదారు పుస్తకాలు రైతులకు అందజేత



**అమరావతి, (రాజధాని వార్తలు):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం బాపట్ల జిల్లా, వేమూరు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. 'మీ భూమి–మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తారు. గత ప్రభత్వం నిర్వహించిన రీ సర్వే తప్పుల తడకగా ఉండటంతో కూటమి ప్రభుత్వం ఆ తప్పులను సరి చేస్తోంది. గత ముఖ్యమంత్రి పొలం హద్దుల కోసం పాతే రాళ్లపైనా, రైతులకు ఇచ్చే పట్టాదారు పుస్తకాలపై తన ఫోటోలను ముద్రించుకున్నారు. వీటన్నింటినీ కూటమి ప్రభుత్వం ప్రక్షాళన చేస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 16,816 గ్రామాల్లో రీ సర్వే చేయాల్సి ఉండగా, ఇప్పటికే 6,976 గ్రామాల్లో సర్వే పూర్తైంది. ఈ ఏడాది చివరి నాటికి రీ సర్వే పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం విధించుకుంది. దీంతో పాటు ఈ ఏడాది ప్రారంభం నుంచి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను రాజముద్రతో అందిస్తోంది. జనవరి నెలలో 4,783 గ్రామాల్లో 18.77 లక్షల పాస్ పుస్తకాలు, ఫిబ్రవరిలో 279 గ్రామాల్లో 1,16,129 పాస్ పుస్తకాలు, మార్చిలో 299 గ్రామాల్లో 1,29,298 పట్టాదారు పాస్ పుస్తకాలను ప్రభుత్వం అందించింది. జనవరి నుంచి 5,717 గ్రామాల్లో 22.79 లక్షల పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు ప్రభుత్వం అందించింది. మార్చి 2027 నాటికి 7,518 సిగ్నల్ గ్రామాల్లో 47,02,000 పాస్ పుస్తకాలు, ఏప్రిల్ 2027 కల్లా 2,438 నాన్ సిగ్నల్ గ్రామాల్లోని 15,02,000 పాస్ పుస్తకాలు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. మొత్తంగా 9,956 గ్రామాల్లో 62,04,000 పాస్‌బుక్స్ కొత్తవి ఇవ్వాల్సి ఉంది. బాపట్ల జిల్లాలోని 8 మండలాల్లో 3,658 పాస్ పుస్తకాలు, అలాగే వేమూరు అసెంబ్లీ నియోజకవర్గంలోని 1,795 పాస్ పుస్తకాలను గురువారం పంపిణీ చేయనున్నారు. అంతేకాదు... రైతులకు తెలియకుండా భూ రికార్డులు మార్పిడి చేయలేని విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బ్లాక్ చైన్ టెక్నాలజీనీ అమల్లోకి తెస్తోంది. ఈ విధానం ద్వారా రికార్డులు ట్యాంపర్ చేయాలన్నా, తారుమారు చేయాలన్నా అసాధ్యం.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వేమూరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా... ఉదయం 10.50 గంటలకు భట్టిప్రోలు మండలం, సూరేపల్లికి చేరుకుంటారు. 11.00 గంటలకు సూరేపల్లిలో నిర్వహించే ప్రజావేదిక సభలో పాల్గొని ప్రసంగిస్తారు. మధ్యాహ్నం 01.35 గంటలకు వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడతారు. 02.10 గంటలకు టీడీపీ శ్రేణులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 04.05 గంటలకు అమరావతి చేరుకుంటారు.

# జిల్లాలో ధాన్యం సేకరణపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి

## - ఆకస్మిక తనిఖీలతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నేరుగా పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్ల - క్షేత్రస్థాయిలో రైతులతో మట్లాడుతూ సమస్యల పరిష్కారం - ఖరీఫ్, రబీ సీజన్లలో ఇప్పటిదాకా జిల్లాలో మొత్తం 1,04,245 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ - ప్రతి రోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేస్తున్న కలెక్టర్ - ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని అన్నదాతలకు కలెక్టర్ భరోసా






**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల క్షేత్రస్థాయిలో తన పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర అందేలా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల పనితీరును స్వయంగా పరిశీలిస్తున్నారు. ఇటీవల టి.పి. గూడూరు మండలం వరిగొండతో పాటు విడవలూరు మండలం పార్లపల్లి ప్రాంతాల్లో కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి ధాన్యం సేకరణ పరిస్థితులను సమీక్షించారు. ఈ ఆకస్మిక తనిఖీలతో అధికారులు అప్రమత్తమవుతుండగా, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పెరుగుతోంది. తోటపల్లి గూడూరు మండలం వరిగొండలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్, అక్కడి రికార్డులు, నమోదు విధానం, ధాన్యం స్వీకరణ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించారు. కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బందిని కొనుగోలు విధానం, రైతులకు అందుతున్న సదుపాయాలు, చెల్లింపుల వ్యవస్థపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోడ్డుపై నిలిపి ఉంచిన రైతుల ధాన్యంతో కూడిన ట్రాక్టర్లను పరిశీలించిన ఆయన, ట్రక్ షీట్, నమోదు విధానం, ట్రాకింగ్ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. అలాగే విడవలూరు మండలం పార్లపల్లి వద్ద రోడ్డుపై ధాన్యాన్ని ఉంచిన రైతులతో కలెక్టర్ నేరుగా మాట్లాడారు. ధాన్యం సేకరణ వివరాలను తెలుసుకుని, రైతులకు ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆరా తీశారు. సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 2025–26 ఖరీఫ్, రబీ సీజన్లలో ఇప్పటిదాకా జిల్లాలో మొత్తం 1,04,245 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 6,603 మంది రైతుల వద్ద నుండి సేకరించారు. ఈ ధాన్యపు మొత్తం విలువ సుమారు రూ.249 కోట్లు కాగా, అందులో 5,678 మంది రైతులకు రూ.211 కోట్లు 24 గంటల లోపు చెల్లింపులు చేయడం జరిగింది. ధాన్యం నాణ్యతపై కూడా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో తేమశాతం కొలిచే యంత్రాలను స్వయంగా పరిశీలిస్తూ, ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలు జరుగుతున్నదా అన్నది నిర్ధారిస్తున్నారు. ధాన్యం సేకరణ, కొనుగోలుపై కలెక్టర్ ప్రతిరోజు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. రైతులు ఎక్కడా నష్టపోకుండా ఎప్పటికప్పుడు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లులకు తరలింపు వంటి అంశాలపై కూడా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

రైతుల ధాన్యం ఆలస్యం కాకుండా వేగంగా కొను గోలు చేసి, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవా లని అధికారులకు సూచించారు. జిల్లాలో ధాన్యం సేకరణను సమర్థవంతంగా నిర్వహించి రైతుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా కలెక్టర్ చర్యలు కొనసాగుతున్నాయి. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు ప్రభుత్వం భరోసాగా ఉంటుందని కలెక్టర్ అన్నదాతలకు అండగా నిలిచేలా ధాన్యం సేకరణ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

# సంక్షేమం,అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం

## - గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరు, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ లక్ష్యమని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గూడూరు నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల రహదారి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఇందులో భాగంగా నేడు నాలుగు కోట్ల 45 లక్షల రూపాయల నిధులతో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకు న్నామని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని చెన్నై కలకత్తా జాతీయ రహదారి నుండి పురిటి పాలెం ఎస్టి కాలనీ వరకు ఒక కోటి 50 లక్షల రూపాయల నిధులతో రోడ్ల నిర్మాణానికి, గూడూరు మండల పరిధిలోని పగడాల పల్లి ఎస్టీ కాలనీలో 96 లక్షల రూపాయల నిధులతో, గూడూరు పట్టణం గాంధీనగర్ ప్రాంతం నుండి మంగళ పూర్ గ్రామం వరకు రోడ్డు నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆవిష్కరించారు. అభివృద్ధి కార్యక్రమాల సమావేశాల్లో గూడూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. గత వైసిపి పాలనలో నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు మాత్రం కనబడుతున్నాయని ఆయన ప్రజలకు వివరించారు. ఎన్నికల ప్రచారం సమయంలో ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను ప్రణాళికబద్ధంగా పరిష్కరిస్తున్నానని వివరించారు. పంచాయతీరాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో రోడ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో రూపొందుకుంటున్నాయని అందుకు అధికారులను అభినందిస్తున్నట్లు తెలిపారు. నిజాయితీతో పని చేస్తున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకుని రాబోయే ఎన్నికల్లో విజయం అందించాలని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కనీసం రాష్ట్రానికి రాజధాని కూడా ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో ప్రస్తుత ఎన్‌డిఏ ప్రభుత్వం అమరావతికి రాజధాని హోదా కల్పిస్తూ పార్లమెంటులో ప్రత్యేక చట్టం చేయడం జరిగిందని ఆయన ప్రజలకు వివరించారు.

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖ అధికారులు గూడూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ల రాజు, జిల్లా అధికార ప్రతినిధి అబ్దుల్ రహీం జిల్లా తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి డివిఎంసి సభ్యులు పెంచల య్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన గిరిధర్ రెడ్డి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో 28 మందికి 8 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట సంజీవని. పేదల ప్రాణరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోంది.

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు ముఖ్యమంత్రి సహా యనిధి భరోసా కల్పిస్తోంది. దరఖాస్తు చేసుకొన్న అర్హులందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుండి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 503 మందికి 4 కోట్ల 53 లక్షల రూపాయల చెక్కులు అందజేశాం. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.

టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. మాట మీద నిలబడే ప్రభుత్వం మాదని.. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని తెలియజేసిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కో క్లస్టర్ ఇంచార్జ్‌లు, కార్పొరే టర్లు, డివిజన్ అధ్యక్షులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ విజయవంతానికి చర్యలు : నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**- ప్రతి ఒక్కరు ఎల్ఆర్ఎస్‌ను సీరియస్‌గా తీసుకోవాలన్న చైర్మన్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు**

**- మంత్రి నారాయణ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్లతో సమావేశమైన కోటంరెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ల్యాండ్ రెగలైజేషన్ స్కీంను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి పిలుపునిచ్చారు. అక్రమ లేఅవుట్లు, అనధికారిక భూములను చట్టబద్ధం చేయడానికి ఇదో మంచి అవకాశం అన్నారు. నెల్లూరు కందుకూరు ఆత్మకూరు కావలి మున్సిపల్ కమిషనర్లతో కూడా కార్యాలయంలో ఆయన ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. వైస్ చైర్మన్ మొగలి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ మాట్లాడారు. ఎల్ఆర్ఎస్ పై అవగాహన కల్పించేందుకు, దాన్ని విజయవంతం చేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పనిచేయాలన్నారు. వార్డ్ ప్లానింగ్ అధికారులు కొత్తగా ఉండడంతో కొంతమేర జాప్యం జరుగుతోందని తన దృష్టికి వచ్చిందని, మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు కమిషనర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేస్తామని, ౹౼౼ ను విజయవంతంగా నిర్వహించాలని కోటంరెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఒక్కరూ కష్టపడితేనే ఈ పథకాన్ని విజయవంతం చేయొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్లతో పాటు నూడా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఎగ్జిబిషన్‌లో ప్రతిభ చాటిన నారాయణ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు



**గూడూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ఏబీవీపీ – 2026 సృజన టెక్నికల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి మెగా ఎగ్జిబిషన్ విశాఖ పట్టణంలో 'సృజన 2026', ఏప్రిల్ 3 నుండి 5 వరకు జరిగిన ఎగ్జిబిషన్‌లో గూడూరు నారాయణ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చాటారు. ఈ ఎగ్జిబిషన్‌లో నారాయణ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం నుండి తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎస్. చైతన్య కుమార్ రెడ్డి, ఎ.సుచరిత, డి. సుష్మ, కె.జీవన్ రెడ్డి, పాల్గొని "బోర్వెల్ రెస్క్యూ ఆపరేషన్స్ కోసం రోబోటిక్ సిస్టమ్" అనే ప్రాజెక్ట్‌ను ప్రదర్శించి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ద్వితీయ బహుమతిగా రూ. 1,500 నగదు బహుమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విశ్వక్ సేన రెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, రోబోటిక్స్ రంగాలలో విద్యార్థులు ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ఇలాంటి మరెన్నో పోటీలలో పాల్గొని విజేతలుగా నిలవాలని అభినందించారు. మేనేజ్మెంట్ సెక్రటరీ వై.వినయ్ కుమార్, డైరెక్టర్ డా.బి.దత్తాత్రేయ శర్మ, ఇ సి ఇ సి విభాగాధిపతి డా.వై నీరజ, అధ్యాపకులు విజేత విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్**




**గూడూరు, (రాజధాని వార్తలు):** ఉపాధి హామీ పథకాన్ని మహాత్మా గాంధీ పేరుతో కొనసాగించాలని వ్యవసాయ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ డిమాండ్ చేశారు. మంగళ వారం సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లా డుతూ అనంతపురం జిల్లా బండ్లపల్లిలో ఈనెల 12వ తేదీన ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో ఇప్పటికే ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర పన్నారని ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరునే కొనసాగించాలన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న జి రామ్.జి.చట్టాన్ని రద్దు చేయాలన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు కేటాయిస్తుండగా, 10 శాతం నిధులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం భరించేదన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు భరించాల్సి ఉన్నందున, అనేక రాష్ట్రప్రభుత్వాలు చేతులెత్తేసే ప్రమాదమున్నది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఉపాధి హామీ పథకాన్ని యథా విధిగా కొనసాగించాలన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఈనెల 10 వ తేదీనుండి 12వ తేదీ వరకు అనంతపురం నుండి బండ్లపల్లి వరకు జరిగే పాదయాత్రలో, బహిరంగ సభలో ప్రతి ఒక్కరు పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కన్వీనర్ సునీల్, అరుణతేజ, శేషాద్రి, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం : మంత్రి సవిత

**- ఎంఎస్ఎంఈల అభివృద్ధితో ఉపాధి అవకాశాలకు ఊతం**

**- ఈడబ్ల్యూఎస్ వర్గాలకు పారిశ్రామిక అవకాశాలతో సాధికారత**





**అమరావతి, (రాజధాని వార్తలు):** యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగి మరికొందరికి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరిని పారిశ్రామికవేత్తగా తీర్చిదిద్దాలన్నది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకు వచ్చే యువతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. నాగార్జున యూనివర్సిటీలోని డాక్టర్ హెచ్.హెచ్. డైక్‌మన్ ఆడిటోరియంలో ఈడబ్ల్యూఎస్ వర్గాలకు వ్యాపార, పారిశ్రామిక అవకాశాలపై నిర్వహించిన ఒకరోజు అవగాహన సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి ఎంఎస్ఎంఈ పార్కులు కీలకమని చెప్పారు. ఈడబ్ల్యూఎస్ వర్గాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి, వారిని పారిశ్రామిక రంగంలోకి తీసుకురావడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటికే ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించగా, ఇప్పుడు ఉపాధి సృష్టిపై దృష్టి పెట్టామని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల్లో పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా నిలబెట్టేందుకు కృషి జరుగుతోందన్నారు. 2029 నాటికి 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తున్నామని, కేవలం 22 నెలల్లోనే రూ.25 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని, పెట్టుబడిదారులకు త్వరితగతిన అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి చెప్పారు. ఈ పార్కుల్లో పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకొచ్చే ఈడబ్ల్యూఎస్ యువతకు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అండగా ఉంటామని తెలిపారు. ఆసక్తి ఉన్న యువత డీపీఆర్‌లతో ముందుకొస్తే సబ్సిడీ రుణాలు, శిక్షణ, ఉత్పత్తి నిర్వహణపై మార్గదర్శకత్వం అందిస్తామని చెప్పారు. యువతే దేశ భవిష్యత్తు అని, వారు అవకాశాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలోకి రావాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని సూచించారు. మహిళలు కూడా పారిశ్రామిక రంగంలో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. ఈడబ్ల్యూఎస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె. సునీత మాట్లాడుతూ యువత కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకే పరిమితం కాకుండా, తామే వ్యాపారాలు ప్రారంభించి ఉద్యోగ దాతలుగా మారాలని సూచించారు. ముఖ్యమంత్రి పిలుపు మేరకు "ఒక కుటుంబం – ఒక పారిశ్రామికవేత్త" లక్ష్యాన్ని సాధించాలని పిలుపునిచ్చారు.

ఎంఎస్ఎంఈ, రతన్ టాటా హబ్ ద్వారా అవసరమైన మార్గదర్శకత్వం, సహాయం అందిస్తామని తెలిపారు. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ సీఈవో విశ్వమనోహరన్ మాట్లాడుతూ చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ముందుకొచ్చే వారికి వివిధ రకాల సహాయం అందిస్తున్నామని, పారిశ్రామికీకరణతోనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి ముందు మంత్రి వివిధ సంస్థలు ఏర్పాటు చేసిన తొమ్మిది స్టాళ్లను సందర్శించి, పరిశ్రమల అభివృద్ధికి అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంగాధర్, రెక్టర్ ప్రొఫెసర్ రామినేని శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సింహాచలం, ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, కార్పొరేషన్ చైర్మన్లు బ్రహ్మం చౌదరి, బుచ్చిరామ ప్రసాద్, అధికారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రానున్న మూడు నెలల్లో వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లాలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికాబద్ధంగా సమ్మర్ యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశిం చారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై కలెక్టర్ అధికారులతో సమీక్షించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న మే, జూన్, జూలై నెలల్లో వేసవి తీవ్రత దృష్ట్యా తాగునీటికి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్డబ్ల్యూఎస్ శాఖ అధికారులను ఆదేశించారు. మెట్ట ప్రాంతాల్లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలన్నారు. గ్రామాల్లో చేతిపంపులన్నీ సక్రమంగా పనిచేసేలా, ఓవర్ హెడ్ ట్యాంకులు, తాగునీటి పథకాలన్నీ సమర్థవంతంగా పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. పశువులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు పూర్తయిన యానిమల్ హాస్టల్స్‌ను ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సోమశిల, కండలేరు జలాశయాల నుంచి సాగునీటి కాలువలకు ఎంత మేర రైతులకు అవసరమో అంతమేర మాత్రమే విడుదల చేయాలన్నారు. సమగ్ర సాగునీటి యాజమాన్య పద్ధతులను పాటించి నీరు వృధా కాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలు వడదెబ్బ బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రధానంగా బస్‌స్టేషన్లు, జనసంచారం ఉన్న కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల్లో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో చిన్నారులకు ఇబ్బందులు లేకుండా ఎక్కువ నీరు తాగేలా చూడాలన్నారు. మున్సిపాలిటీ కేంద్రాల్లో స్వచ్ఛంద సేవాసంస్థల సహకారంతో చలివేంద్రాలు, మజ్జిగ, షర్బత్, నిమ్మకాయ సోడా, చల్లని పానీయాలు ప్రజలకు అందించేందుకు ప్రముఖ వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలన్నారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడంలో విశేషంగా కృషి చేసిన ప్రైవేటు వ్యక్తులు, సంస్థలకు 50,000 నగదు బహుమతిని అందజేస్తామని కలెక్టర్ ప్రకటించారు. ఈ వేసవిలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయ్ కుమార్, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వసుమతి, డ్వామా పిడి గంగాభవాని, వ్యవసాయాధికారి సత్యవాణి, సోమశిల ఎస్ఈ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మేల్కొన్న స్వప్నమే అమరావతి!

'ఒక రాష్ట్రానికి ఏ ప్రాంతం రాజధానిగా ఉండాలో నిర్ణయించే అధికారం ఆ రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుంది' అని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి నిత్యానంద రాయ్ 2020 ఫిబ్రవరి 5న లోక్‌సభలో తెలుగుదేశం సభ్యుడు ఒకరు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'రాజధాని నిర్ణయంలో మా పాత్ర ఏమీ లేదు' అని కేంద్ర హోంశాఖ అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లోనూ వివరించింది. సరిగ్గా ఆరేళ్ల తర్వాత చరిత్ర తనను తాను పునర్లిఖించుకున్నది. ఏ మంత్రి అయితే రాజధాని విషయంలో తమకు సంబంధం లేదని పార్లమెంటులో చెప్పారో, అదే మంత్రి (నిత్యానందరాయ్) ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఉంటుందని స్పష్టం చేస్తూ ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లును గత గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. రాజధాని విషయంలో తమకు ఎలాంటి ప్రమేయం లేదని ఒకప్పుడు అంటీముట్టనట్లుగా వ్యవహరించిన కేంద్రం, ఇప్పుడు అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు అంగీకరించిందో అందరికీ తెలుసు. పన్నెండేళ్లుగా ఒక రాష్ట్రానికి రాజధాని అంటూ లేని దుస్థితి ఎందుకు ఏర్పడిందో కూడా అందరికీ తెలుసు. ఆంధ్రప్రదేశ్‌ను విభజిస్తూ 12 ఏళ్ల క్రితం పార్లమెంటు నిర్ణయం తీసుకున్నప్పుడు లోక్‌సభ, రాజ్యసభలో తీవ్ర గందరగోళం నెలకొన్న దృశ్యాలు ఇంకా ప్రజల మనఃఫలకం నుంచి చెరిగిపోలేదు. నాటి వాతావరణానికి పూర్తి భిన్నంగా ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లుకు దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలికాయి. ఒక్క వైసీపీ సభ్యులే ఉభయసభల నుంచి వాకౌట్ చేశారు. ఎందుకంటే తమ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అవలంబించిన వైఖరి వల్లే పార్లమెంటులో అమరావతి విషయమై బిల్లు ప్రవేశపెట్టాల్సిన అగత్యం ఏర్పడిందని వారికి తెలియనిది కాదు. 2024లో జనసేన, బీజేపీలతో పొత్తు పెట్టుకుని తెలుగుదేశం పార్టీ ఎన్నికల బరిలోకి దిగినప్పుడు చాలా మంది ఆశ్చర్యపోయారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ అవసరం ఉన్నదా అని పలువురు ప్రశ్నించారు. అయితే ఈ పొత్తు వల్ల ప్రయోజనం ఏమిటో అమరావతి బిల్లు ఆమోదం పొందిన రోజున వారికి అర్థమయ్యే ఉంటుంది. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబు రెండోసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత, వైసీపీ పాలనలో ఆగిపోయిన అమరావతి పనులను పునరుద్ధరించేందుకు పూనుకున్నారు. కేంద్రం సహకారంతో ఏడీబీ, ప్రపంచ బ్యాంకు రుణం సాధించారు. ఇంకా అనేక బ్యాంకులు మౌలిక సదుపాయాలకు రుణాలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. అయితే భవిష్యత్తులో అమరావతి రాజధానిగా కొనసాగుతుందన్న నమ్మకం ఏమిటి? అని కొందరు పారిశ్రామికవేత్తలు, వివిధ దేశాల రాయబారులు సందేహాలు వ్యక్తం చేశారు. ఆ సందేహాలను తొలగించేందుకే కేంద్రం సహాయ సహకారాలను చంద్రబాబు అర్థించారు. తెలుగుదేశం పార్టీ కీలక మిత్రపక్షంగా ఉన్న కారణంగా బీజేపీ అగ్రనేతలు ఈసారి ఆయనకు పూర్తి అండగా నిలిచారు. అమరావతికి చట్టబద్ధత కల్పించాల్సిందిగా చంద్రబాబు గత ఏడాది ప్రధానమంత్రి నరేంద్రమోదీని స్వయంగా అభ్యర్థించిన తర్వాత కేంద్రం అనేక ప్రశ్నలు సంధించింది. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ, కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ, పట్టణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, నీతి ఆయోగ్, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని వ్యయవిభాగంతో సహా అనేక మంత్రిత్వ శాఖలకు ఒక నోట్ పంపి, వాటి అభిప్రాయాన్ని స్వీకరించింది. చివరకు అటార్నీ జనరల్‌నూ సంప్రదించింది. కొత్త రాజధానిలో ప్రజలు సుఖవంతంగా జీవించేందుకు నిర్ణయించిన ప్రాతిపదిక ఏమిటి, వ్యాపారం సులభతరం అయ్యేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి, అనుసరిస్తున్న అంతర్జాతీయ ఉత్తమ ప్రమాణాలు, పద్ధతులు ఏమిటి, శాంతి భద్రతల పరిస్థితి ఏమిటి... మొదలైన అంశాలపై ఆరా తీసింది. ఎన్నో తర్జనభర్జనలు, చర్చల తర్వాతే అమరావతికి చట్టబద్ధత కల్పించాలని కేంద్రం నిర్ణయించింది. పార్లమెంటు రెండో విడత బడ్జెట్ సమావేశాలు మరో వారంరోజుల్లో ముగుస్తాయనగా ఏపీ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ తీర్మానం చేసి పంపిస్తే వెంటనే నిర్ణయం తీసుకుంటామని ప్రధానమంత్రి కార్యాలయం ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమాచారం పంపింది. రాష్ట్రంలో బీజేపీ తరపున మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్ ద్వారా ఈ సమాచారం పంపడం గమనార్హం. మోదీ తలుచుకుంటే కానిదేముంది? అసెంబ్లీ తీర్మానం చేసిన తర్వాత ఏపీ పునర్విభజన చట్ట సవరణ బిల్లును రాత్రికి రాత్రి నిర్ణయించి బడ్జెట్ సమావేశాల చివరి రెండు రోజుల్లో దానికి చట్ట రూపం కల్పించారు. చంద్రబాబు లాంటి దార్శనిక నేత ఇస్తున్న కీలక మద్దతు మూలంగానే ఇవాళ పార్లమెంటులో అసాధారణ రీతిలో అమరావతికి చట్టబద్ధత లభిస్తోందని జేడీ(యూ) నేత సంజయ్‌కుమార్ ఝూతో పాటు అనేక పార్టీల నాయకులూ ప్రకటించారు. ఏమైనా ఒక రాష్ట్ర రాజధానికి, అసాధారణ రీతిలో పార్లమెంటు, రాష్ట్రపతి ఆమోదం తర్వాత భారత ప్రభుత్వ గెజిట్‌లో స్థానం లభించడం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యసాధకత్వానికి నిదర్శనం. ఇక రాజధానిగా అమరావతి ఉండాలా లేదా అన్న అంశంపై చర్చ లేవనెత్తడం, దాన్ని రాజకీయం చేయాలని చూడడం పూర్తిగా అనవసరం. నిజానికి గతంలో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాలను వైఎస్ రాజశేఖరరెడ్డి, ఆ తర్వాత కేసీఆర్ కొనసాగించినట్లుగా జగన్ ప్రభుత్వం కూడా కొనసాగించి ఉంటే ఇప్పుడు ఈ చర్చ ఉండేదే కాదు. రాజధాని ఎలా ఉంటుంది, వేలాది ఎకరాల్లో ఎలా నిర్మిస్తారు, ఈ నిర్మాణం ఎంతకాలంలో పూర్తవుతుంది... అన్న ప్రశ్నలపై సందేహాలు ఉండడం సహజం. ఎన్నో యుద్ధాల్లో గాయపడి తేరుకుని మళ్లీ పోరాడి గెలిచిన వ్యక్తి చంద్రబాబు. ఆయనలో ఆత్మవిశ్వాసం, అనుభవం మెండుగా ఉన్నది.

## శ్రీశ్రీశ్రీ పోలమాంబ అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, పద్మజ దంపతులు పోలమాంబ అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి అంతరాలయంలో చీర, సారే, పసుపు, కుంకుమతో పాటు సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ఈవో రాజ్ గోపాల్ రెడ్డి అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు.

కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి మహిమతో అనుకున్న కోరికలు నెరవేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## జీవీఎంసీలో "నమస్తే స్కీమ్" ను ప్రారంభించిన అదనపు కమిషనర్ పి.నల్లనయ్య

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు జీవీఎంసీ పరిధిలో పనిచేస్తున్న సెప్టిక్ ట్యాంక్, యుజిడి కార్మికుల ఆరోగ్య, భీమాతో పాటు ఇతర మౌలిక, సంక్షేమ సదుపాయాలు పరిరక్షణకు శ్రీకారం చుట్టడం జరిగిందని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య పేర్కొ న్నారు. మంగళవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాల యంలోని సమావేశంలో కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు జీవీఎంసీ గుర్తించిన నవజీవన ఆర్గనైజేషన్ ఏజెన్సీ ద్వారా నమస్తే స్కీమును జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వి నరేష్ కుమార్‌తో కలిసి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ నమస్తే స్కీమ్ మొదటి దశలో జీవీఎంసీ పరిధిలో సెప్టిక్ ట్యాంకు, యు జి డి లో పనిచేసే వారి కొరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నమస్తే స్కీమును లాంచనంగా ఇప్పటికే ప్రారంభించడం జరిగిందని, రెండవ దశలో పిఎఫ్, ఈఎస్ఐ లేని కార్మికులను గుర్తించి, వారిని ఈ పథకంలోనికి తీసుకురావడం ద్వారా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. జీవీఎంసీ గుర్తించిన నవజీవన ఆర్గనైజేషన్ ఏజెన్సీ జీవీఎంసీ పరిధిలోని ప్రతి వార్డులలో ఉన్న సెప్టిక్ ట్యాంక్, యు జి డిలో పనిచేస్తున్న కార్మికులే కాకుండా ప్రైవేటుగా




పనిచేస్తున్న యుజిడి, సెప్టిక్ ట్యాంక్ కార్మికులను, రాగ్ పిక్కర్స్ గుర్తించి వారి ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ద్వారా స్కీములో వారిని చేర్చుకోవడంతోపాటు వారికి అవసరమయ్యే ఆరోగ్య, ప్రధాని బీమా యోజన, పిపి కిట్లు, సబ్సిడీపై లోన్లు ఏర్పాటు మొదలైనవి నవజీవన ఆర్గనైజేషన్ ఏజెన్సీ సభ్యులు చేపడతారని అదనపు కమిషనర్ తెలిపారు. అనంతరం అందరితో కలిసి 'నమస్తే "స్కీమ్ సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవజీవన ఆర్గనైజేషన్ ఏజెన్సీ ప్రతినిధులు, సభ్యులు, పలువురు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.


## అధినేతను కలిసిన మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి...శ్రీవారి పంచలోహ విగ్రహ అందజేత



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. తాడేపల్లిగూడెంలో మంగళవారం కలిసి శ్రీవారి పంచలోహ విగ్రహాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. ఇటీవల విజయవంతంగా జరిగిన క్యాడర్ రిజిస్ట్రేషన్ ఆన్లైన్ ప్రక్రియ, దక్షిణ నియోజకవర్గంలో రాజకీయ అంశాలుపై మాట్లాడారు. అలాగే ఓటిపి వెరిఫికేషన్ ప్రక్రియ ముమ్మరంగా నిర్వహిస్తున్నామని ఆ డేటాను కూడా త్వరలో అందజేస్తామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అధినేతకు తెలియజేశారు. పార్టీని మరో అంత బలోపేతం చేసే దిశగా క్యాడర్ను, కార్యకర్తలకు పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు అన్నారు. ఇటీవలే పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ రాష్ట్ర జిల్లా స్థాయిలో గుర్తింపు లభించిన కొంతమంది దక్షిణ వైసిపి నేతలను జగన్మోహన్ రెడ్డికి వాసుపల్లి గణేష్ కుమార్ పరిచయం చేసారు. అనంతరం వారితో ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఆర్‌టిఐ సెక్రటరీ దస్మాంతుల వేణుగోపాల్, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర, జిల్లా బీసీ సెల్ జనరల్ సెక్రటరీ చోడిపల్లి శివ, చాపల నూకరాజు, పతోజి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యర్థాల పునర్వినియోగానికి సహకరిద్దాం : జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్లనయ్య

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలో నిత్యం ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను పునర్వినియోగ ప్రక్రియను అలవ ర్చుకొని నగరాన్ని మరింత పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు నగర ప్రజలు సహకరించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి. నల్ల నయ్య పేర్కొన్నారు. మంగళవారం ఆయన వేస్ట్ టు వండర్ కార్యక్రమంలో భాగంగా పెందుర్తి జోన్ 89వ వార్డులోని యల్లపువానిపాలెంలోని ఆదర్శ గ్రామంలో కృష్ణయ్య గృహంలో మిద్దె తోటల పెంపకం, ప్లాస్టిక్ పునర్వినియోగ ప్రక్రియ మొదలైన పర్యావరణహిత ఆవరణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ అదనపు కమిషనర్ మాట్లాడుతూ వ్యర్థాల పునర్వినియోగ ప్రక్రియ ద్వారా పర్యావరణహితంగా వినూత్నమైన వస్తువులను తయారు చేయవచ్చునని, వ్యర్థాల పునర్వినియోగించడం ద్వారా ఆర్థిక లాభం పొందవచ్చునని, తద్వారా నగర పరిశుభ్రత, పర్యావరణానికి నగర ప్రజలు సహకరించాలని తెలిపారు. యల్లపువానిపాలెంలో గల కృష్ణయ్య అనే నివాసితులు తమ గృహంలో వ్యర్థాల పునర్వినియోగం చేయు విధానాన్ని పరిశీలించి ఆయనను అభినందించారు. సేంద్రియ ఎరువు ఇంట్లోనే




తయారు చేసి గార్డెన్ మొక్కలకు ఎరువుగా వినియోగించడం, ప్లాస్టిక్ వ్యర్థాలను పునర్వినియోగించడం వంటి వాటిని పరిశీలించారు. ఖాళీ సీసాలతో ప్లాంట్ పాట్స్ లేదా డ్రిప్ ఇరిగేషన్‌గా తీర్చిదిద్దడంతోపాటు బాటిల్స్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలతో గట్టిగా నింపడం ద్వారా ఏకో బ్రిక్ తయారు చేశారని తెలిపారు. ఇటువంటి పర్యావరణ హితమైన కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టడం ద్వారా నగర పర్యావరణాన్ని కాపాడగలుగుతామని, పచ్చదనాన్ని పెంపొందించుకోగలమని తెలిపారు. నగర పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి స్వచ్ఛ సర్వేక్షన్లో మెరుగైన ర్యాంకు సాధనకు ప్రజలందరూ సహకరించాలని అదనపు కమిషనర్ కోరారు.

## ఏబీఎన్ రాధాకృష్ణ సమాజానికి క్షమాపణ చెప్పాలి

### - రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలు తన కుటుంబానికి ఆపాదించుకుంటారా



**అమలాపురం, (రాజధాని వార్తలు):** పత్రికా విలువలను దిగజార్చుకుని మహిళలపై అసభ్యంగా మాట్లాడే స్థాయికి దిగజారిన ఏబీఎన్ రాధాకృష్ణ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత కుంచే రమణారావు డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబంపై ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన దుర్మార్గపు వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సినవని అన్నారు. జగన్ మాటే మాకు వేదమని, ఆయనను అనుసరిస్తున్న కోట్లాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులను మాట్లాడే అర్హత రాధాకృష్ణకు లేదని రమణారావు విమర్శించారు. చంద్రబాబు తానంటే తందాన అంటున్న నేపథ్యంలో ఏబీఎన్ రాధాకృష్ణ చేసిన విమర్శలను తన కుటుంబ సభ్యులకు కూడా ఆపాదించుకుంటారా అని ప్రశ్నించారు. జగన్‌ను బద్నాం చేయడానికి ఎల్లో మీడియా పేరుతో రాష్ట్రంలో విషప్రచారం జరుగుతోందని మండిపడ్డారు. రాధాకృష్ణ చేసిన వ్యాఖ్యలపై తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని రమణారావు హెచ్చరించారు.

## అంబేద్కర్ 135వ జయంతి విజయవంతం చేయాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని నేతలు పిలుపునిచ్చారు. ఏప్రిల్ 14 సాయంత్రం 7 గంటలకు పేరూరు వై జంక్షన్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, మైనారిటీ, మహిళా సంఘాల ఆధ్వ ర్యంలో నిర్వహించే డా.బి. ఆర్.అంబేడ్కర్ 135వ జయంతి కార్యక్రమాన్ని కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరూ తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మంగళవారం అల్లవరం మండలంలో వివిధ గ్రామాలలో పర్యటించి యువ తకు, పెద్దలకు కరపత్రాలు అందించి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మొగళ్లమూరు శిరగట్లపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్ద, అమలాపురం గడియార స్తంభం సెంటర్ వద్ద కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాల మహానాడు అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు, సాపే రమేష్, రొక్కాల నాగేశ్వరరావు, చిన్ని, సాధనల చిన సత్యనారాయణ, నందికోటి గోపాలకృష్ణ, పల్ల ఏసుబాబు, రొక్కల ఏడుకొండలు, వెన్నపు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కుదిచేరి, తమిళనాడు ఓటర్లకు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలి

**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఈ నెల 9, 23 తేదీల్లో పుదుచ్చేరి, తమిళనాడు శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆ ప్రాంత ఓటర్లు ఏదైనా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక సంస్థల్లో పనిచేస్తుంటే ఆయా తేదీల్లో వేతనంతో కూడిన సెలవును మంజూరు చేయాలని కార్మిక శాఖ ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆదేశాలు ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రోత్సహించడానికి ఉద్దేశింపబడినవన్నారు. ప్రజా స్వామ్యంలో ఓటు వేయడం అనేది ప్రాథమిక హక్కు మాత్రమే కాదని బాధ్యత అని పుదుచ్చేరి, తమిళనాడు ఓటర్లుగా ఉండి, ప్రస్తుతం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ప్రైవేట్ లేదా ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న వారికి ఈ ఆదేశాలు వర్తిస్తాయన్నారు. సంబంధిత కార్మికులకు లేదా ఉద్యోగులకు ఆయా తేదీల్లో వేతనంతో కూడిన సెలవు తప్పనిసరిగా మంజూరు చేయాలని యాజ మాన్యాలకు ఆయన సూచించారు. ఒకవేళ ఏ సంస్థ అయిన సెలవు నిరాకరిస్తే, అది నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుందని, అట్టి యాజమాన్యాలపై జరిమానాలు, కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీరు ఒకవేళ ఆయా ప్రాంతాలకు చెందిన ఓటర్లు అయితే, మీ కార్యాలయంలో ఈ విషయాన్ని తెలియజేసి సెలవు పొందవచ్చునన్నారు. ఒకవేళ మీరు యాజమాని అయితే, మీ వద్ద పనిచేసే ఇతర రాష్ట్రాల ఓటర్లకు ఈ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత మీపై ఉంటుందని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.


# వైసీపీ ఆందోళనలపై పూనమ్ ట్వీట్లు వైరల్.. నెటిజన్లు ఫుల్ ఫైర్!



నటి పూనమ్ కౌర్ మరోసారి తన సోషల్ మీడియా పోస్టులతో వార్తల్లో నిలిచారు. గత కొంతకాలంగా వివాదాస్పద వ్యాఖ్యలతో తరచూ చర్చకు వస్తున్న ఆమె.. ఈసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనుచరులకు మద్దతుగా చేసిన ట్వీట్లు వైరల్‌గా మారాయి. ముఖ్యంగా మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఒక న్యూస్ ఛానల్‌పై తీవ్రంగా స్పందిస్తూ పూనమ్ కౌర్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. ఇటీవల ఒక ప్రముఖ న్యూస్ ఛానల్‌లో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను విమర్శించే క్రమంలో మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యాఖ్యలు వైసీపీ నాయకుల భార్యలను అవమానించే విధంగా ఉన్నాయని పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆ పార్టీ కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. హైదరాబాద్‌లోని ఆ ఛానల్ కార్యాలయం వద్ద కూడా నిరసనలు వ్యక్తమయ్యాయి. ఈ పరిణామాలపై స్పందించిన పూనమ్ కౌర్, మహిళలను కించపరుస్తూ మాట్లాడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 'మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా, వారి బంధాలు అవమానించేలా మాట్లాడే వారికి గుణపాఠం చెప్పడం తప్పనిసరి' అని ఆమె ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రస్తుత కాలంలో కొన్ని న్యూస్ ఛానల్స్ బ్లాక్ మెయిలింగ్ బాక్సుల్లా మారిపోయాయని విమర్శించారు. ఇదే సందర్భంలో మరో ట్వీట్ చేసిన పూనమ్.. గతంలో తనపై జరిగిన సంఘటనలను గుర్తు చేసుకున్నారు. 'నాపై కూడా ఇలాంటి దాడులు జరిగినప్పుడు నా జీవితం పూర్తిగా తలకిందులైంది. నేను నిశ్శబ్దంగా నా విధంగా పోరాడినా ఎవరూ క్షమాపణ చెప్పలేదు, పశ్చాత్తాపం వ్యక్తం చేయలేదు' అంటూ తన అనుభవాన్ని పంచుకున్నారు.

ఈ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగత బాధను ప్రతిబింబించాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే, పూనమ్ కౌర్ ట్వీట్లపై కొందరు నెటిజన్లు విమర్శలు కూడా గుప్పించారు. ఒక నెటిజన్ స్పందిస్తూ.. 'ఇంకెంతకాలం ఇదే విషయాన్ని కొనసాగిస్తారు సింపతీ కోసం కొత్త మార్గాలు ప్రయత్నించండి' అంటూ వ్యాఖ్యానించాడు. దీంతో పూనమ్ కౌర్ తీవ్రంగా స్పందించారు. ఆ నెటిజన్ కు సమాధానంగా ఆమె చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారితీశాయి. 'మీ కుటుంబంలోని మహిళలు సురక్షితంగా, గౌరవంగా జీవించాలని నేను కోరుకుంటున్నాను. రాజకీయాల వల్ల నష్టపోయిన నా పరిస్థితి వారికి ఎప్పటికీ రాకూడదు. కానీ మీరు ఇలాగే నాపై దాడులు కొనసాగిస్తే, మీరు మద్దతు ఇస్తున్న వారే ఒకరోజు పశ్చాత్తాపపడే పరిస్థితి వస్తుంది' అని ఘాటుగా హెచ్చరించారు. ప్రస్తుతం పూనమ్ కౌర్ చేసిన ట్వీట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒకవైపు ఆమెకు మద్దతు లభిస్తుండగా, మరోవైపు విమర్శలు కూడా వస్తున్నాయి. మహిళల గౌరవం, మీడియా పాత్ర, రాజకీయాల ప్రభావం వంటి అంశాలపై ఈ ఘటన మరోసారి చర్చకు దారి తీసింది.

# బన్నీ 'రాకా'.. టైటిల్‌కు అర్థమేంటి? డీకోడింగ్ నమ్మొచ్చా?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కొత్త సినిమా టైటిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఆయన నటిస్తున్న తాజా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు రాకా అనే టైటిల్‌ను ప్రకటించగా.. అదే ఇప్పుడు నెటిజన్ల మధ్య చర్చకు దారి తీసింది. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఆ చిత్రం ప్రకటించినప్పటి నుంచి అంచనాలు పెంచుకుంటూ వస్తోంది. అయితే తాజాగా వచ్చిన టైటిల్ ఆ హైప్‌ను మరింత పెంచింది. రాకా అనే టైటిల్ సింపుల్‌గా ఉన్నప్పటికీ, దాని వెనుక అర్థం ఏమిటి అన్నదే ఇప్పుడు ఆసక్తికరమైన అంశంగా మారింది. చిత్రబృందం అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో, సోషల్ మీడియాలో నెటిజన్లు తమ తమ అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా టైటిల్‌ను డీకోడ్ చేయడానికి కొందరు అభిమానులు ప్రయత్నించడం ఆసక్తికరంగా మారింది. కొంతమంది నెటిజన్లు RAAKA అనే పదాన్ని డివైడ్ చేస్తూ కామెంట్లు పెడుతున్నారు. ఆర్ అంటే అల్లు అర్జున్ తాతయ్య దివంగత అల్లు రామలింగయ్య, ఏఏ అంటే అల్లు అర్జున్, కె అంటే నిర్మాత కళానిధి మారన్, ఏ అంటే దర్శకుడు అట్లీ అని చెబుతూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఆ డీకోడింగ్ కు సంబంధించి వివిధ విధాలుగా వివరణలు ఇస్తూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే మరికొందరు మాత్రం ఆ డీకోడింగ్ ను పూర్తిగా కొట్టిపారేస్తున్నారు. టైటిల్‌కు ఇలాంటి అర్థాలు పెట్టడం కేవలం ఊహాగానాలేనని అంటున్నారు. మరోవైపు రాకా అనే పదానికి ఏదైనా ప్రత్యేక అర్థం ఉందా అనే కోణంలో కూడా చర్చ జరుగుతోంది. కొందరు ఇది ఒక పాత్ర పేరు కావచ్చని, మరికొందరు సినిమాలోని ముఖ్యమైన అంశాన్ని సూచించే పదమై ఉండొచ్చని భావిస్తున్నారు. టైటిల్‌లోని స్టైల్ చూస్తుంటే, ఒక ఇంటెన్స్, యాక్షన్ ఓరియెంటెడ్ కథకు సరిపోయేలా ఉందని సినీ అభిమానులు అభిప్రాయపడుతున్నారు. సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కనిపించిన డార్క్ థీమ్ కూడా టైటిల్ కు మరింత మిస్టరీని జోడిస్తోంది. పోస్టర్ లో అల్లు అర్జున్ విభిన్నమైన లుక్‌లో కనిపించడంతో పాటు, బ్యాక్ గ్రౌండ్‌లో ఉన్న భయానక వాతావరణం సినిమా జానర్‌పై ఆసక్తిని పెంచుతోంది. మొత్తంగా చూస్తే.. రాకా టైటిల్ ఒకే సమయంలో సింపుల్‌గా ఉండి, మిస్టరీని కలిగించేలా ఉంది. అఫీషియల్‌గా ఎలాంటి వివరణ లేకపోవడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి మరింత పెరుగుతోంది. ఇక చిత్రబృందం మూవీ టైటిల్ వెనుక ఉన్న అసలు అర్థాన్ని ఎప్పుడు వెల్లడిస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. అప్పటి వరకు రాకా అనే పదం చుట్టూ చర్చలు కొనసాగే అవకాశం కనిపిస్తోంది. మొత్తానికి, టైటిల్‌తోనే సినిమాపై భారీగా బజ్ క్రియేట్ చేయడంలో మేకర్స్ సక్సెస్ అయ్యారని చెప్పవచ్చు.

# అడివి శేష్‌తో లిటిల్ హార్ట్స్ డైరెక్టర్.. ఏంటీ కాంబో?




టాలీవుడ్‌లో తక్కువ బడ్జెట్‌తో పెద్ద విజయాన్ని అందుకోవచ్చని నిరూపించిన దర్శకుడు సాయి మార్తాండ్ ఇప్పుడు మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో వార్తల్లో నిలిచారు. లిటిల్ హార్ట్స్ సినిమాతో ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన ఆయన, తన తదుపరి సినిమాను అధికారికంగా ప్రకటించారు. టాలెంటెడ్ హీరో అడివి శేష్‌తో వర్క్ చేయనున్నట్లు రివీల్ చేశారు. కేవలం రెండు కోట్ల రూపాయల బడ్జెట్‌తో రూపొందిన లిటిల్ హార్ట్స్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సుమారు 30 కోట్లకు పైగా వసూళ్లను సాధించి ఘన విజయాన్ని అందుకుంది. ఈ విజయంతో సాయి మార్తాండ్ పేరు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. అప్పటి నుంచి పలువురు హీరోలతో ఆయన సినిమా చేయనున్నట్లు వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన డెకాయిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సాయి మార్తాండ్ కీలక ప్రకటన చేశారు. తన తదుపరి చిత్రం హీరో అడివి శేష్‌తోనే ఉండబోతుందని వెల్లడించారు. ప్రస్తుతం శేష్ చేస్తున్న గూఢచారి 2 పూర్తయ్యాక ఆ ప్రాజెక్ట్ ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సందర్భంగా సాయి మార్తాండ్ తన అభిమానం, ప్రయాణం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల క్రితం తాను ఇంటర్ చదువుతున్నప్పుడు క్షణం సినిమా చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. "తక్కువ బడ్జెట్ తో కూడా ఇంత క్వాలిటీతో థ్రిల్లర్ ఎలా తీస్తారో అనిపించింది. అప్పటినుంచే శేష్ అన్న నాకు ఇన్స్పిరేషన్" అని తెలిపారు. తాను కూడా అదే మార్గంలో లిటిల్ హార్ట్స్ చిత్రాన్ని రూపొందించానని చెప్పారు. అంతేకాకుండా, తన సినిమా సక్సెస్ ఈవెంట్‌కు అడివి శేష్ గెస్ట్‌గా రావడం, తనతో కలిసి డ్యాన్స్ చేయడం, పాట పాడడం వంటి విషయాలను గుర్తు చేసుకున్నారు. "మన జీవితం ఒక చక్రం లాంటిది. నేను అభిమానిగా చూసిన వ్యక్తి, ఇప్పుడు నా సినిమా వేడుకకు వచ్చి నాతో కలిసి ఎంజాయ్ చేయడం ఎంతో ఆనందంగా అనిపించింది" అని అన్నారు.

ఇంకా, ఆ కొత్త ప్రాజెక్ట్ ఒక లవ్ స్టోరీగా ఉండబోతుందని సాయి మార్తాండ్ స్పష్టం చేశారు. ఇప్పటి వరకు థ్రిల్లర్, సస్పెన్స్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ లవ్ స్టోరీకి ఓకే చెప్పడం ఇండస్ట్రీలో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆ కాంబినేషన్ కొత్తగా ఉండటంతో ప్రేక్షకుల్లోనూ మంచి ఆసక్తి నెలకొంది. ఆ చిత్రానికి నిర్మాతలుగా జగపతి బాబు, సునీల్ నారంగ్ వ్యవహరించనున్నారు.

వీరిద్దరూ కలిసి ఒక ప్రాజెక్ట్‌ను నిర్మించడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ముఖ్యంగా జగపతి బాబు గతంలోనే సాయి మార్తాండ్ తో సినిమా చేయాలని చెప్పి మాట ఇచ్చినట్లు దర్శకుడు గుర్తు చేశారు. మొత్తానికి.. సాయి మార్తాండ్– అడివి శేష్ కాంబి నేషన్‌లో రాబోయే లవ్ స్టోరీ చిత్రం టాలీవుడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా మారింది. తక్కువ బడ్జెట్‌తో క్వాలిటీ కంటెంట్ అందించే దర్శకుడు, ప్రయోగాలకు సిద్ధంగా ఉండే హీరో కలిసి వస్తుండటంతో ఆ ప్రాజెక్ట్‌పై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# వరుణ్ ధావన్ ఫుల్ ఎనర్జీ.. మృణాల్‌తో కొత్త లుక్ వైరల్




బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ వరుణ్ ధావన్, అందాల భామ మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తున్న 'హై జవానీతో ఇష్క్ హోనా హై' చిత్రంపై అంచనాలు పెరిగిపోతున్నాయి. తాజాగా సెట్స్ నుంచి లీక్ అయిన ఒక రొమాంటిక్ ఫోటో సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. వీరిద్దరి మధ్య ఉన్న కెమిస్ట్రీ ఫ్యాన్స్‌ను కట్టిపడేస్తోంది. డేవిడ్ ధావన్ మార్క్ కామెడీతో పాటు ఈ రొమాంటిక్ యాంగిల్ కూడా సినిమాలో హైలైట్ కాబోతోందని ఈ వైరల్ పిక్ చూస్తుంటే అర్థమవుతోంది. ఆ విశేషాలు చూద్దాం..వరుణ్ ధావన్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'హై జవానీతో ఇష్క్ హోనా హై' షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ క్రమంలో చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఒక ఫోటో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఈ ఫోటోలో వరుణ్, మృణాల్ చాలా దగ్గరగా ఉంటూ రొమాంటిక్ పోజ్ ఇచ్చారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ అదిరిపోయిందని, స్క్రీన్ మీద ఈ జంట మ్యాజిక్ చేయడం ఖాయమని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. వరుణ్ తన ఎనర్జీతో, మృణాల్ తన అందంతో ఈ రొమాంటిక్ కామెడీకి కొత్త గ్లామర్ తీసుకొచ్చారు. ముందుగా ఈ సినిమాను జూన్ 5, 2026న విడుదల చేయాలని చిత్ర బృందం భావించింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ విడుదల తేదీని జూన్ 12కి వాయిదా వేశారు. దీని వెనుక ఒక ఆసక్తికరమైన కారణం వినిపిస్తోంది. కన్నడ స్టార్ యష్ నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' రిలీజ్ బరిలో ఉండటంతో, థియేటర్ల ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వరుణ్ ధావన్ సినిమాను ఒక వారం వెనక్కి జరిపినట్లు తెలుస్తోంది. భారీ పోటీ మధ్య రావడం కంటే సోలోగా వచ్చి బాక్సాఫీస్‌ను కొల్లగొట్టాలన్నది మేకర్స్ ప్లాన్‌లా కనిపిస్తోంది. ఈ సినిమాకు వరుణ్ ధావన్ తండ్రి, సీనియర్ డైరెక్టర్ డేవిడ్ ధావన్ దర్శకత్వం వహిస్తుండటం విశేషం. వీరిద్దరి కాంబోలో గతంలో వచ్చిన 'మెయిన్ తేరా హీరో', 'జుడ్వా 2' సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించాయి. ఇప్పుడు ఈ రొమాంటిక్ కామెడీతో హ్యాట్రిక్ కొట్టాలని తండ్రీకొడుకులు పట్టుదలతో ఉన్నారు. ఇక రమేష్ తౌరానీ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రంలో పూజా హెగ్డే కూడా ఒక కీలక పాత్రలో నటిస్తుండటంతో సినిమాపై మరింత క్రేజ్ పెరిగింది. ఇద్దరు టాప్ హీరోయిన్లతో వరుణ్ చేసే అల్లరి ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణ కానుంది. మొత్తానికి 'హై జవానీ తో ఇష్క్ హోనా హై' సినిమా అప్డేట్స్ చూస్తుంటే బాలీవుడ్‌లో ఒక పక్కా వినోదాత్మక చిత్రం రాబోతోందని అర్థమవుతోంది. వరుణ్ ధావన్ తన ఫుల్ ఎనర్జీతో మరోసారి ఆడియన్స్‌ను కడుపుబ్బ నవ్వించడానికి సిద్ధమయ్యారు. ఇక మృణాల్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ రొమాంటిక్ డ్రామాను ఏ స్థాయికి తీసుకెళ్తుందో చూడాలి. జూన్ 12న థియేటర్లలో ఈ హంగామా మొదలు కానుంది. మరి ఈ జంట బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి వండర్స్ క్రియేట్ చేస్తుందో వేచి చూడాల్సిందే!

# ఆత్రేయపురం మండలంలో రూ.2.85 కోట్లతో చేపట్టిన విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

## - ఆత్రేయపురం మండల ప్రజల దీర్ఘకాలిక విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది : కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం, (రాజధాని వార్తలు):** ఆత్రేయపురం మండల వాసులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలకు నేటితో పరిష్కారం లభించిందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. ఆదివారం ఆయన ఆత్రేయపురం మండలంలో పెరవరం ఎటిగట్టు మరియు సబ్ స్టేషన్ దగ్గర ఉన్న విద్యుత్ ఆధునీకరణ పనులను ప్రారంభించారు. మొదటగా బొమ్మూరు 220 కెవి సబ్ స్టేషన్ నుండి ఆత్రేయపురం మండలం పెరవరం గోదావరి నది మీదుగా వచ్చే పాత టవర్ లైన్స్ స్థానంలో రూ.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కొత్త పాంథర్ కండక్టర్ ను జిల్లా ఈపీడీసీఎల్ సూపరిండెంట్ రాజేశ్వరి దేవి, కన్స్ట్రక్షన్ డీఈ విజయానంద్, అమలాపురం డిఈ రాంబాబు తదితరులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పెరవరం సబ్ స్టేషన్ వద్ద పులిదిండి, వద్దిపర్రు, వెలిచేరు గ్రామాలకు 24 గంటలు 3 ఫేజ్ విద్యుత్ సరఫరా చేయుటకు రూ.2.35కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన 11కె.వి లైన్, ట్రాన్స్ఫార్మర్లు, 11 కె.వి బ్రేకర్‌ను ప్రారంభించారు. రాబోయే నాలుగైదు ఏళ్లకు కూడా ఎటువంటి విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేయాలన్న ఆలోచనతో పెద్ద ఎత్తున మన నియోజకవర్గంలో ఆర్డీఎస్ఎస్ పనులు చేపట్టి,



పూర్తి చేసుకుంటున్నామన్నారు. ఆత్రేయపురం మండలానికి సంబంధించి బొమ్మూరు నుంచి వచ్చే వైరు పురాతనమైనది కావడంతో ఎన్నోసార్లు తెగిపోవడం జరిగేదన్నారు. గోదావరిలో నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్నప్పుడు, ఈ లైన్ తెగిపడితే మరమ్మత్తులు చేయడానికి రెండు నుంచి మూడు నెలల వరకు సమయం పట్టేదన్నారు. దీనివలన ఆత్రేయపురం మండల ప్రజలు, ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారన్నారు. ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వం వెంటనే స్పందించి గోదావరి మీదుగా ఉన్న పాత వైరు తొలగించి, దాని స్థానంలో శక్తివంతమైన పాంథర్ కండక్టర్ను అమర్చిందన్నారు. ఆత్రేయపురం మండలానికి కొత్తపేట సబ్ స్టేషన్ నుంచి లైన్ రావడం చాలా దూరం అవుతుందని, అందుకే బొమ్మూరు నుంచి వచ్చే లైన్‌ను ఆధునీకరించడంతో ఇబ్బందులు తొలగిపోయాయన్నారు. ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ప్రజల యొక్క మేలే తమకు ముఖ్యమనుకుని, ప్రజలకు 24 గంటలు సరఫరా ఇవ్వాలనే లక్ష్యంతో రైతులకు 9 గంటల విద్యుత్ సరఫరా ఇవ్వాలని ఆర్డీఎస్ఎస్ అనే పథకంలో ప్రతి గ్రామంలో త్రీఫేస్, సింగల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్లు,కొత్తగా లైన్లు వేయడం, పాత కరెంటు స్తంభాలు తీసి కొత్తవి వేయడం చేస్తుందన్నారు. అన్ని సరిదిద్దుకుంటూ రాబోయే నాలుగైదు ఏళ్లకు విద్యుత్ ఇబ్బందులు లేకుండా చేయాలని ఆలోచనతో పెద్ద ఎత్తున ఆర్డీఎస్ఎస్ పనులు చేసుకుంటున్నామన్నారు. ఎక్కడ ఏ విధమైన లో వోల్టేజ్ ఉన్న ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసే సరిదిద్దుదామని ఎస్ ఈ చెప్పారని ఎమ్మెల్యే అన్నారు. ఆత్రేయపురం మండలంలో నేడు ప్రారంభించుకున్న పనులతో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. త్రీఫేస్ సరఫరా ఇక నిరంతరంగా వస్తుందన్నారు. ఎవరైనా చిన్న చిన్న పరిశ్రమలు పెట్టుకున్న ఇబ్బందులు ఉండవన్నారు. లో వోల్టేజ్ సమస్య కూడా తీరిపోతుందన్నారు. వరదల సమయంలో కూడా విద్యుత్ సరఫరా అంతరాయం తగ్గి, అత్రేయపురం మండలానికి నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ అందుబాటులో ఉంటుందన్నారు.కోనసీమ ప్రాంతంలో కరెంట్ లైన్లు ఎక్కువగా చెట్ల మధ్య నుంచి వెళుతున్నాయని దీని వలన చెట్టు కొమ్మలు, ఆకులు లైన్లపై పడటం వల్ల తరచుగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సుమారు రూ.3.60 కోట్లతో ప్రస్తుతం 33/11కెవి బిళ్లకుర్రు సబ్ స్టేషన్ కు వెళ్లే సుమారు 8 కిలో మీటర్లు 33 కెవి మెయిన్ లైన్ను ప్లాస్టిక్ కోటింగ్ ఉన్న కవర్డ్ కండక్టర్ తో మార్చడం జరిగిందన్నారు. ఈ కవర్డ్ కండక్టర్ వలన గాలి వీచినా, వర్షం పడినా, చెట్టు ఆకులు లేదా కొమ్మలు లైన్లపై పడినా కరెంట్ నిలిచిపోవడం దాదాపుగా ఉండదన్నారు. దీంతో ప్రజలకు నిరంతర మరియు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందన్నారు. అలాగే ఎస్సీ, బీసీ, ఓసి వర్గాలన్నీ సబ్సిడీపై ప్రభుత్వం అందిస్తున్న సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలూరు గ్రామంలో సర్పంచ్‌కు, వార్డు మెంబర్లకు అట్టహాసంగా అభినందన సభ

## - ఐదు సంవత్సరాలుగా చింతలూరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిన మార్గని కరుణ ఏసు





**ఆలమూరు, (రాజధాని వార్తలు):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం చింతలూరు గ్రామంలో సోమవారం నాడు అభినందన సభ. ఐదేళ్లపాటు ప్రజాసేవలో విశేష కృషి చేసిన సర్పంచ్ కు,వార్డు మెంబర్లకు ఘనంగా అభినందన సభ నిర్వహించారు. ఏప్రియల్ 2తో సర్పంచుల పదవీకాలం ముగిసిన సందర్భంగా వారి సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రజాప్రతినిధులను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు మాట్లాడుతూ, సర్పంచ్‌లు అధికారానికి కాదు, అభివృద్ధికి ప్రతీకలుగా నిలిచారని కొనియాడారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి అంత స్థాయిలో ఉందని, తరువాత వచ్చిన ప్రభుత్వాలు కూడా ప్రారంభోత్సవాలు చేసుకునేంత పనులు మిగిలేలా చేశామని అన్నారు. సర్పంచ్, వార్డు మెంబర్లు తమ కుటుంబ సభ్యుల్లా కలిసి పనిచేశారని అన్నారు. కష్టకాలాల్లోనూ, పండుగలలోనూ, విపత్తుల సమయంలోనూ అందరూ ఒకటిగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి గ్రామంలో



సిమెంట్ రోడ్లు, గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, కళ్యాణ మండపాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానం అత్యంత గౌరవనీయమని అన్నారు. చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తోందని, భవిష్యత్తులో పార్టీకి సేవలు అందించేందుకు అందరూ సిద్ధం కావాలని కోరారు. ఈ సభలో పాల్గొన్న సర్పంచ్ తమ పదవీకాలంలో చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ, భవిష్యత్తులో కూడా ప్రజలకు సేవ చేయాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి

## - కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ - 'అమృత్ భారత్' పనులు పరిశీలన





**కాకినాడ, (రాజధాని వార్తలు):** రైల్వే ప్రయాణికులకు మెరుగైన వస తులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ఆయన కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్‌ను, రైల్వే అధికారులు, జనసేన పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. రైల్వే స్టేషన్లో అమృత్ భారత్ పథకం కింద రూ 31.37 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో నూతనంగా నిర్మించిన ఎసి వెయిటింగ్ హాల్, ఫీడింగ్ రూమ్, త్రాగునీరు సౌకర్యం, మహిళలు వికలాంగుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కాకినాడ రైల్వే స్టేషన్‌కు అమృత్ భారత్ పథకం రెండేళ్ల క్రితం మంజూరైన పనులు నత్తనడకన సాగడంతో, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను ప్రత్యేకంగా కలిసి పనులు వేగవంతం అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు పూర్తవడంతో త్వరలోనే ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. అలాగే కాకినాడ రైల్వే స్టేషన్ నుండి హైదరాబాద్, మైసూర్, హిస్సర్ ప్రాంతాలకు నడుస్తున్న ప్రత్యేక రైళ్లను రెగ్యులర్ ట్రైన్స్‌గా మార్చడం జరిగిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అమలుతో పాటు అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ శ్రీనివాస్ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులతో మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం శేషాద్రి ట్రైన్ ఎక్కి ప్రయాణికులతో ముచ్చటించి గతానికి ఇప్పటికీ రైల్వే సౌకర్యాల్లో వచ్చిన మార్పులను అడిగి తెలుసుకోగా, ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, జనసేన నాయకులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బెట్టింగులతో బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

## - ఉన్నత చదువులు చదివి యువత తమ కుటుంబం, సమాజాభివృద్ధిలో కీలక భూమిక పోషించాలి : ఎస్.ఐ యు.మహేష్





**బొండపల్లి,(గజపతినగరం), (రాజధాని వార్తలు):** జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ఆదేశాల మేరకు బొండపల్లి మండలంలోని యువతకు బెట్టింగ్‌ల వల్ల కలిగే కష్ట నష్టాలను వివరించి తెలియజేయడం జరిగిందని, యువత సెల్ ఫోన్‌లో బెట్టింగ్ యాప్‌లు ఉన్నాయేమో తనిఖీ చేసి యాప్లను తొలగించడం జరిగిందని ఎస్.ఐ యు.మహేష్ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ యు.మహేష్ మాట్లాడుతూ బెట్టింగులతో యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ఐ.పీ.ఎల్ బెట్టింగ్, ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడినా, ప్రోత్సహించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్.ఐ యు.మహేష్ హెచ్చరించారు. క్రికెట్ బెట్టింగు అనేది ఊబి లాంటిదని, ఊబిలోకి దిగితే ఎంతటి ప్రాణహాని ఉంటుందో, క్రికెట్ బెట్టింగ్ కూడా జీవితాలను, చివరకు ప్రాణాలను హరిస్తుందని ఎస్సై యు.మహేష్ హెచ్చరించారు. ఎవరైనా బెట్టింగులకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని , జైలు శిక్షలు కూడా తప్పవని ఎస్.ఐ యు.మహేష్ హెచ్చరించారు. యువత బెట్టింగుల జోలికి వెళ్లకుండా, ఉన్నత విద్యను అభ్యసించి తమ ఉజ్వలమైన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఆయన సూచించారు.

తద్వారా తమ కుటుంబము, సమాజాభివృద్ధికి దోహదం చేసిన వాళ్ళవుతారని ఎస్.ఐ యు.మహేష్ యువతకు హితవు పలికారు. బెట్టింగ్ యాపులను మొబైల్లో తనిఖీ చేసి, తొలగించే కార్యక్రమంలో ఎస్.ఐ యు మహేష్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ రామ్‌కుమార్ సేవలు అభినందనీయం

## - నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు ప్రారంభించిన విశాఖ సీపీ బగ్చీ






**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 11 ఏళ్ల క్రితమే లక్ష్మీగాయత్రి పేరిట ట్రస్టు, ఆస్పత్రి ప్రారంభించి, ఇప్పటి వరకు 600వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్‌కుమార్ సేవలు అభినందనీయమని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ కొనియాడారు. లక్ష్మీ గాయత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఉన్న నిరాశ్రయ గృహంలో ఉచిత వైద్య సేవల్ని సీపీ బగ్చీ ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెలా పేదల కోసం శిబిరాల్ని ఏర్పాటు చేసి, ఉచితంగా వైద్యం, మందులు అందజేస్తున్న రామ్‌కుమార్‌ను సీపీ అభినందించారు. ఈ సారి ప్రత్యేకంగా నిరాశ్రయుల కోసం డాక్టర్ రామ్‌కుమార్ 20 బియ్యం బస్తాల్ని కూడా అందజేశారన్నారు.

ప్రతి నెల కూడా 20 బియ్యం బస్తాలని ఇస్తామని కె.వి. రాంకుమార్ అన్నారు.'ఆపరేషన్ జ్యోతిర్గమయ'లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి మందుల్ని అందుబాట్లో ఉంచడంపై పేదలు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలు, వృద్ధులు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించొచ్చని, మందులు నిత్యం అందుబాట్లో ఉంటాయని ఈ సందర్భంగా రామ్‌కుమార్ తెలిపారు. వృద్ధులకు అల్పాహారం పెట్టించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి గాయత్రి ఆస్పత్రి డ్యూటీ డాక్టర్ రమేష్, ఆనంద్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ప్రతినిధి వాకా సునీత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ తుఫానుతో దెబ్బతిన్న సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం






**భద్రాచలం, (రాజధాని వార్తలు):** చెన్నపురం జేటీఎఫ్ వద్ద ఉన్న సీఆర్పీఎఫ్ జీ/141 బెటాలియన్ శిబిరం సోమవారం కురిసిన భారీ వర్షానికి తీవ్రంగా దెబ్బతిన్నది. దీనివల్ల శిబిర మౌలిక సదుపాయాలకు భారీ నష్టం వాటిల్లింది. బలమైన గాలులు మరియు తీవ్రమైన తుఫాను పరిస్థితుల కారణంగా, సైనికుల కోసం ఉద్దేశించిన రేకుల పైకప్పు బ్యారక్‌లు పూర్తిగా దెబ్బతిని, అనేక చోట్ల కూలిపోయాయి. ఈ తుఫాను శిబిరంలోని విద్యుత్ పరికరాలు, కంప్యూటర్ వ్యవస్థలు, కూలర్లు మరియు ఇతర ముఖ్యమైన పరికరాలకు కూడా గణనీయమైన నష్టాన్ని కలిగించింది.

సైనికుల భద్రతను నిర్ధారించడానికి మరియు అవసరమైన సేవలను పునరుద్ధరించడానికి యూనిట్ తక్షణ చర్యలు తీసుకుంది. నష్ట అంచనా కొనసాగుతోంది మరియు దెబ్బతిన్న మౌలిక సదుపాయాల మరమ్మత్తు మరియు పునరుద్ధరణ కోసం అవసరమైన చర్యలు ప్రారంభించబడుతున్నాయని అధికారులు తెలిపారు.

# రూ. 490 కోట్లతో సాలూరు నియోజకవర్గ అభివృద్ధి

## - సాలూరు మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నిలుపుతాం - చెత్త నుండి సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం : రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి





**సాలూరు, (రాజధాని వార్తలు):** సాలూరు నియోజకవర్గాన్ని రూ. 490 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బడ్జెట్ లో నిధులు కేటాయించారని ఆమె గుర్తు చేశారు. ఆ నిధులతో నియోజక వర్గంలోని మొత్తం అన్ని పనులను చేసుకుంటూ ముందుకు వెళతామని పేర్కొన్నారు. సాలూరు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసే దిశలో అందరూ కలిసి ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి సాధిద్దామని, ఇందుకోసం ఇతర పార్టీలను కూడా ఆహ్వానిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. అత్యాధునిక మిషనరీ ద్వారా తడి, పొడి చెత్తను వేరుచేసే యంత్రాన్ని స్విచ్ ఆన్ చేసి మంత్రి జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డితో కలిసి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. సాలూరు మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్‌లో జరుగుతున్న చెత్త వేరుచేసే ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల పేరుకుపోయిన టన్నుల కొద్దీ చెత్తను శాస్త్రీయంగా నిర్మూలించి, మున్సిపాలిటీని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రస్తుత ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతుందని మంత్రివర్యులు స్పష్టం చేశారు.

శాస్త్రీయంగా చెత్త సేకరణ – విభజన: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన మేరకు చెత్త నుండి సంపద' సృష్టించే ప్రక్రియకు శ్రీకారం చుట్టామని అన్నారు. గత ఐదేళ్లలో పక్కన పడేసిన టన్నుల కొద్దీ చెత్తను ఇప్పుడు అత్యాధునిక మిషనరీ ద్వారా తడి, పొడి చెత్తగా విడదీస్తున్నామని, ఇందులో నుంచి ప్లాస్టిక్‌ను వైజాగ్ తరలిస్తున్నామని, మట్టిని ల్యాండ్ ఫిలింగ్ కోసం వినియోగిస్తున్నామని తెలిపారు.

సాలూరు మున్సిపాలిటీ పూర్వవైభవం : ఒకప్పుడు సాలూరు మున్సిపాలిటీ చెత్త నిర్వహణలో ఆదర్శంగా ఉండేదని, గతంలో ఇక్కడి డంపింగ్ యార్డ్‌లోనే మున్సిపల్ కమిషనర్ తన కుమార్తెల వివాహం జరిపించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారని గుర్తు చేశారు. అంతేకాకుండా సాలూరు మునిసిపాలిటీ గతంలో ఎన్నో అవార్డులను సొంతం చేసుకుందని అన్నారు. గత ఐదేళ్లుగా ఈ వ్యవస్థను అస్సలు పట్టించుకోకుండా శిథిలావస్థకు చేర్చారని, ఇప్పుడు మంత్రి నారాయణ గారి సహకారంతో మళ్లీ గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు.

ప్రతి మున్సిపాలిటీకి అత్యాధునిక యంత్రాలు : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మున్సిపాలిటీల్లో చెత్తను ఎప్పటికప్పుడు క్లియర్ చేసేందుకు భారీ యంత్రాలను కొనుగోలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే టెండర్లు పూర్తయ్యాయని, ఈ యంత్రాలు అందుబాటులోకి వస్తే ఉదయం సేకరించిన చెత్త మధ్యాహ్నానికల్లా వేరు చేయబడి, ఊరంతా పరిశుభ్రంగా మారుతుందని ధీమా వ్యక్తం చేశారు. దీనివలన పారిశుధ్య కార్మికులకు కొంత శ్రమ తగ్గుతుందని అన్నారు. అనంతరం చెత్తను సేకరించే డబ్బాలను మంత్రి పంపిణీ చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక ప్రతిపక్షం విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం చేస్తున్న పనులను ఆర్భాటం అని, స్టంట్ అని అనడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. గత 18 ఏళ్లుగా ఏమీ చేయనివారు, ఇప్పుడు మేము చేస్తుంటే భరించలేక మాట్లాడుతున్నారని, రేపు సాలూరు నియోజకవర్గంలోని సాగునీటి ప్రాజెక్టులను కూడా తామే కట్టామని చెప్పుకున్నా ఆశ్చర్యం లేదని ప్రతిపక్షాన్ని విమర్శించారు. ఎన్ని అవంతరాలు వచ్చినా మున్సిపల్ కమిషనర్, కలెక్టర్, మరియు ఇతర ప్రజాప్రతినిధుల సమన్వయంతో సాలూరును అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తామని, ప్రజల ఆరోగ్యానికి, పరిశుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి, జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, కమిషనర్, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం - 2026 సందర్భంగా ఎంఐఎంఎస్‌లో అవగాహన కార్యక్రమం




**నెల్లిమర్ల, (రాజధాని వార్తలు):** నెల్లిమర్లలోని మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం – 2026ను ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్‌కు అనుగుణంగా ప్రజల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించేందుకు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఐఎంఎస్ నుంచి వేణుగోపాలపురం గ్రామం వరకు వాక్‌థాన్ నిర్వహించారు. ఈ వాక్‌థాన్‌లో సుమారు 100 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పాల్గొని ఆరోగ్యంపై అవగాహన కలిగించే నినాదాలను గట్టిగా వినిపించారు. "ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం – మన హక్కు", "ఆరోగ్యమే మహాభాగ్యం", "నిరోధమే ఉత్తమ వైద్యం" వంటి నినాదాలతో ప్రజలను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవల ప్రాముఖ్యత, నిరోధక వైద్యం, శుభ్రత మరియు సమతుల్య ఆహారం అవసరాన్ని తెలియజేశారు. ప్రజల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వైద్యులు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం మనందరికీ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకునే అవకాశం. ప్రతి వ్యక్తి ఆరోగ్యంగా ఉండే సమాజాన్ని నిర్మించడానికి మనమందరం కలిసి కృషి చేయాలి" అని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కళాశాల మేనేజ్‌మెంట్, డీన్ గారు, డైరెక్టర్ గారికి కమ్యూనిటీ మెడిసిన్ విభాగం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.

# మక్కువ మండలం ఎఫ్‌పిఓకి మంజూరైన కస్టమర్ హైరింగ్ సెంటర్ ట్రాక్టర్ పంపిణీ చేసిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి





**మక్కువ, (రాజధాని వార్తలు):** చెముడు సిహెచ్‌సి గ్రామ సంఘం ఓబి సభ్యులకు ట్రాక్టర్‌ను అందజేసిన మంత్రి సంధ్యారాణి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యంత్రాలు అందుబాటు ఉన్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన మంత్రివర్యులు. రైతుల ప్రయోజనం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కస్టమర్ హైరింగ్ సెంటర్స్ ప్రతి మండలానికి ఒక సిహెచ్‌సి ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం సెర్ప్ ద్వారా రూ.15 లక్షలతో ట్రాక్టర్ మరియు వ్యవసాయ పరికరాలుపవర్ స్ప్రేయర్, వీడర్, టార్పాలిన్ వంటి ఉపకరణాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. వ్యవసాయ ఖర్చులు తగ్గించి రైతులకు లాభాలు పెంచే లక్ష్యం ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మెనూ పాటించకపోతే కఠిన చర్యలు

## - విద్యార్థుల విద్యా ప్రమాణాలు స్వయంగా పరిశీలన - పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం - సాలూరు మునిసిపల్ హైస్కూల్ ఆకస్మిక తనిఖీలో జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టీకరణ






**సాలూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులకు అందించే ఆహారం రుచిగా, పోషక విలువలు కలిగి నాణ్యతగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూను అక్షరాలా అమలు చేయాలని, ఇందులో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా లేదా నాణ్యత లోపించినా సంబంధిత అధికారులపై, ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మంగళవారం సాలూరు పట్టణంలోని మునిసిపల్ హైస్కూల్‌ను జాయింట్ కలెక్టర్ మరియు మునిసిపల్ ప్రత్యేక అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని విద్యా సౌకర్యాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు మరియు 'ముస్తాబు' కార్యక్రమ పురోగతిని ఆయన స్వయంగా పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలును స్వయంగా పర్యవేక్షించిన ఆయన వంటశాలలను సందర్శించి, భోజనం తయారీలో వాడుతున్న వస్తువుల నాణ్యతను, పరిశుభ్రతను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందుతుందో లేదో ఆరా తీశారు. విద్యార్థులకు వడ్డించే ఆహార పదార్థాలను క్షుణ్ణంగా పరిశీలించి, విద్యార్థులకు అందించే ఆహారం రుచిగా ఉన్నదీ, లేనిదీ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజన సమయంలో విద్యార్థుల వద్దకు వెళ్లి, వారితో కలిసి మాట్లాడారు. విద్యార్థుల చేతులను శుభ్రంగా కడుక్కోవడం, క్రమశిక్షణ వంటి అంశాలపై ఆరా తీస్తూ, పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించే గోడ చిత్రాలను పరిశీలించారు. ఎల్లప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలు దరిచేరవని, అందుకే ముస్తాబు కార్యక్రమం తీసుకు వచ్చామన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని, ముస్తాబు అమలును పరిశీలించారు. అనంతరం పాఠశాలలోని డిజిటల్ తరగతి గదులను కలెక్టర్ సందర్శించారు. విద్యార్థులతో ముచ్చటించి, వారికి అందుతున్న బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. స్మార్ట్ బోర్డుల ద్వారా సైన్స్ వంటి పాఠ్యాంశాలను బోధించే విధానాన్ని పరిశీలించి, విద్యార్థుల విజ్ఞాన స్థాయిని పరీక్షించారు. పలువురు విద్యార్థులను ప్రశ్నలు అడిగి వారి ప్రతిస్పందనను గమనించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన విద్య అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. పదో తరగతిలో శత శాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలని దిశా నిర్దేశం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి పాఠశాల రికార్డులను, హాజరు పట్టికలను తనిఖీ చేశారు. విద్యార్థుల చేతులను పరిశీలించి, మెనూ అమలు పట్ల ఆరా తీశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, విద్యాశాఖ సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వామి గ్యాస్ ఏజెన్సీ ఆకస్మిక తనిఖీ

## - వినియోగదారులకు గ్యాస్ నిరంతర సరఫరాకు ఆదేశం : జె.సి సేధు మాధవన్





**విజయనగరం, (రాజధాని వార్తలు):** వినియోగదారుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ మంగళవారం స్వామి గ్యాస్ ఏజెన్సీని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఇటీవల ఏజెన్సీ మూతపడటంతో గ్యాస్ సరఫరాలో అంతరాయం ఏర్పడి వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే పరిస్థితుల నేపథ్యంలో, జెసి ఆకస్మిక తనిఖీ చేసి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించి, అందుబాటులో ఉన్న సిలిండర్లను భౌతికంగా సరి చూసారు. గత నెల 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు కొన్ని కారణాల వల్ల డీలర్ షాపు తెరవకపోవడం వలన సరఫరా వ్యవస్థలో అంతరాయం ఏర్పడినట్లు జే.సీ గుర్తించారు. దీనిపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, సమస్య పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) అధికారులతో సంప్రదించి, అదనపు గ్యాస్ సిలిండర్లు తక్షణం అందుబాటులోకి తెచ్చేందుకు అవసరమైన నిధులను చెల్లించాలని డీలర్‌ను ఆదేశించారు. గ్యాస్ కొరకు వినియోగదారులు కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా, ప్రతి వినియోగదారుడి ఇంటికే డోర్ డెలివరీ వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.

వినియోగదారుల సౌకర్యం మరియు నిరంతర సరఫరా ప్రభుత్వ ప్రాధాన్యత అని పేర్కొన్న జేసీ, ఏజెన్సీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీలలో జేసీతో పాటు సీఎస్‌డీటీ ఏ. రామారావు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎష్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పాట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# సమష్టిగా నారీశక్తిని బలోపేతం చేద్దాం!

(మొదటి పేజీ తరువాయి)

తీర్చిదిద్దడంలో ప్రతి పౌరునికీ సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మా చిత్తశుద్ధిని ఇది ప్రతిబింబిస్తుంది. ఉపేక్షకు అవకాశం లేని సమయం వచ్చింది. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఎలాంటి జాప్యం జరిగినా.. ప్రజాస్వామ్య సమ్మిళితత్వాన్నీ, ప్రజాస్వామ్య స్ఫూర్తినీ మనం వాయిదా వేసినట్లే. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించారు. ఈ అంశంపై చర్చించారు. ఇలా చేయడం తప్పనిసరి అని కూడా భావించారు. ఇప్పుడు గనుక దీనిని వాయిదా వేస్తే..హామనం గుర్తించిన, సరిదిద్దగలిగిన అసమతౌల్యాన్ని మరింత పెంచడమే అవుతుంది. నిర్దిష్ట లక్ష్యంతో, ఆత్మవిశ్వాసంతో భారత్ ముందుకు సాగుతున్న ఈ తరుణంలో ప్రజలు, ముఖ్యంగా జనా భాలో సగభాగంగా ఉన్నవారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. సకాలంలో చేపట్టే చర్యలు దీర్ఘకాలంగా నెరవేరని వాగ్దానాలను నెరవేర్చడమే కాకుండా ప్రగతి వేగాన్ని సైతం కొనసాగిస్తాయి. మన ప్రజాస్వామ్యాన్ని మరింత ప్రాతినిధ్యం కల్పించేదిగా, స్పందించేదిగా, భవిష్యత్తుకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ఇది నిజంగా చరిత్రాత్మకమైన అవకాశం. అందరూ కలిసి రావాల్సిన సమయం..ఇది ఏ ఒక్క ప్రభుత్వానికో, పార్టీకో లేదా వ్యక్తికో సంబంధించిన అంశం కాదు. దీని ప్రాధాన్యాన్ని గుర్తించి, దీనిని సాకారం చేసుకునే దిశగా దేశమంతా ఏకతాటిపైకి రావాల్సిన సమయం. మన నారీశక్తికి మనం అందించాల్సింది ఇదే. అందుకే మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం కావాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి కావాలి. మన కోసం కాకుండా భవిష్యత్తు తరాల కోసం పనిచేయాలనే స్ఫూర్తిని ఇలాంటి అవకాశాలు మనకు అందిస్తాయి. మార్పులను స్వీకరిస్తూ, మరింత సమ్మిళితత్వాన్ని సాధించడంలోనే అసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి దాగి ఉందన్న సంగతిని గుర్తు చేస్తున్నాయి. చరిత్రాత్మకమైన ఈ పార్లమెంటు సమావేశం సమీపిస్తున్న నేపథ్యంలో..భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాలని పార్టీలకు అతీతంగా పార్లమెంటు సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. బాధ్యతగా వ్యవహరించేందుకూ, ఈ అవకాశాన్ని ఉపయోగించుకునేందుకు ముందుకు వద్దాం. అత్యున్నత ప్రజాస్వామ్య విలువల కోసం కలిసి నడుద్దాం. జాతీయ ప్రయోజనాల విషయంలో విబేధాలను పక్కన పెట్టి, ఐక్యంగా వ్యవహరించగలదని భారత్ ఎల్లప్పుడూ రుజువు చేస్తూనే ఉంది. ఇది అలాంటి సందర్భమే. అందరం కలసికట్టుగా ముందుకు సాగుదాం. రాజ్యాంగ విలువలను బలోపేతం చేద్దాం. దేశ ప్రగతి కోసం నారీశక్తికి సాధికారత కల్పిద్దాం.

# భారీ చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** గత నెల 23వ తేదీన సామర్లకోట అయోధ్య రామపురంలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు చేదించి కేసులో ఇద్దరు పాత నిందితులను అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయికాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు, పెద్దాపురం ఇంచార్జ్ డీఎస్పీ కేవివి సత్యనారాయణ పర్యవేక్షణలో సామర్లకోట పోలీసు అధికారులు గృహ చోరీ కేసును వేగవంతంగా ఛేదించి ఇద్దరు నిందితులను మంగళ వారం అరెస్ట్ చేశారు. సామర్లకోట అయోధ్యరా పురం అంబటి వారి తోటలో నివసిస్తున్న ఆదిరాజు శ్రీరామచంద్రమూర్తి సోదరి లక్ష్మీదేవి ఇంట్లో మార్చి 23వ తేదీన జరిగిన భారీ చోరీని గుర్తించారు. ఈ నేపథ్యంలో మార్చి 23వ తేదీ సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో ఆమె ఇంటి తలుపులు పగుల గొట్టి, బీరువాలు తెరిచి, గుర్తు తెలియని వ్యక్తులు సుమారు 155 గ్రాముల బంగారం మరియు 2 కిలోల వెండి వస్తువులు దొంగిలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పాత నిందితులుగండేటి సాయి (21), కొవ్వూరు గ్రామం, పెద్దింటి కిరణ్ కుమార్ (22) లను అరెస్ట్ చేశారు. తిమ్మాపురం, పిఠాపురం మండలం కిరణ్ కుమార్‌పై గతంలో రెండు చోరీ కేసులు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో ఎటువంటి క్లూస్ లేకపోయినా, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేసి నిందితులను సామర్ల కోట-కాకినాడ రోడ్డుపై, మూసివేసిన రిలయన్స్ పెట్రోల్ బంక్ సమీపంలో అదుపులోకి తీసుకు న్నారు. స్వాధీనం చేసుకున్న ఆస్తి నిందితుల వద్ద నుంచి సుమారు: 154.19 గ్రాముల బంగారు ఆభరణాలు 2287.5 గ్రాముల వెండి వస్తువులు హీరో ప్యాషన్ ప్రో మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆస్తి మొత్తం మార్కెట్ విలువ సుమారు రూ.20 లక్షలుగా అంచనా వేస్తున్నారు. కేసు దర్యాప్తులో సామర్లకోట సీఐ ఏ.కృష్ణభగవాన్, పెద్దాపురం క్రైమ్ సీఐ ఆర్.అంకబాబు, ఎస్సై ఎం. రాజా, క్రైమ్ సిబ్బంది ముఖ్య పాత్ర పోషించారని జిల్లా ఎస్పీ వారిని అభినందించారు.

# సీతంలో 'ద్వారకా సీ ఫుడ్స్' వారిచే ప్రాంగణ నియామకాలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం కళాశాలలో "ద్వారకా సీ ఫుడ్స్" వారిచే ఎమ్. బి. ఏ మరియు బి.బి.ఏ విద్యార్థులకు ఆన్లైన్ విధానంలో ప్రాంగణ నియామకాలు జరిగాయి. ఈ నియామకాలలో 20 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్టు ఆ సంస్థ తెలియజేసింది. ద్వారకా సీ ఫుడ్స్ సంస్థ ప్రకాశం జిల్లాలోని బట్లమాచవరం ప్రాంతంలో ఉంది. నాణ్యమైన సముద్ర ఆహారాన్ని ప్రపంచ మార్కెట్లకు సరఫరా చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తోంది. అమెరికా, జపాన్, చైనా వంటి అంతర్జాతీయ మార్కెట్లకు ఇప్పటివరకు 800కిపైగా షిప్‌మెంట్లు విజయవంతంగా ఈ సంస్థ నిర్వహించింది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశిభూషణరావు మాట్లాడుతూ పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే మా ప్రాధాన్యత అని 'ద్వారకా సీ ఫుడ్స్' సంస్థలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామమూర్తి మాట్లాడుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం పరిశ్రమలకు మరియు విద్యాసంస్థలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్లు, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపక బృందం పాల్గొని ఎంపికైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైస్ మిల్లర్ల సమస్యల పరిష్కారం పై ఎమ్మెల్యేలు భేటీ

**సామర్లకోట, (రాజధాని వార్తలు):** కాకినాడ జిల్లా సామర్లకోట మండలం అచ్చంపేటలోని మాజీ ఉప ముఖ్యమంత్రి, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప నివాసంలో ఉమ్మడి జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, కీలక నేతలు మంగళవారం భేటీ అయ్యారు. జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలపై ప్రధానంగా ఈ భేటీలో నేతలు సుదీర్ఘంగా చర్చించారు. రైతాంగానికి, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న రైస్ మిల్లర్లకు ప్రభుత్వం తరఫున సంపూర్ణ అండగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు నిర్ణయించారు. సమావేశంలో చర్చించిన అంశాలను క్రోడీకరించి, మిల్లర్ల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని నేతలు ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ



కీలక సమావేశంలో నిమ్మకాయల చినరాజప్పతో పాటు, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు), కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వర రావు, పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ, డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan